

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

సోమవారం 23 ఫిబ్రవరి 2026 | 11 పేజీలు


# ఏప్రిల్ నుంచి 'సర్' ప్రారంభం




**సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో**

తెలంగాణలో ఓటరు జాబితాను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేయడానికి కేంద్ర ఎన్నికల సంఘం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని ఈ ఏడాది ఏప్రిల్ నుంచి అమలు చేయనుంది. నిజమైన ఓటర్లను ఖచ్చితంగా గుర్తించడం, అర్హతలేని మరియు డూప్లికేట్ నమోదులను తొలగించడం, కొత్త అర్హులైన యువతను జాబితాలో చేర్చడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం. ఇప్పటికే పశ్చిమ బెంగాల్, అసోం, కేరళ వంటి రాష్ట్రాల్లో ఈ ప్రక్రియను అమలు చేసిన ఎన్నికల సంఘం, ఇప్పుడు తెలంగాణతో పాటు మరో 22 రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాల్లో కూడా 'సర్' చేపట్టేందుకు సిద్ధమైంది.ఈ కార్యక్రమంలో భాగంగా బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు) ఇంటింటికి వెళ్లి ఓటరు జాబితాలో ఉన్న వివరాలను కుటుంబ సభ్యుల సమాచారంతో సరిపోల్చి పరిశీలిస్తారు. ప్రతి ఓటరికి ప్రత్యేక డిజిటల్ ఎన్యూమరేషన్ ఫారం అందజేసి, అందులో పేరు, వయస్సు, చిరునామా వంటి వివరాలు సరిగా ఉన్నాయో లేదో



ధృవీకరించి సంతకం తీసుకుంటారు. గుర్తింపు ధృవీకరణలో భాగంగా ఆధార్ అనుసంధానాన్ని ప్రామాణికంగా ఉపయోగించి ఒకే వ్యక్తి పేరుతో వేర్వేరు ప్రాంతాల్లో నమోదైన డూప్లికేట్ ఓట్లను గుర్తించే ప్రక్రియను వేగవంతం చేస్తారు.

(మిగతా 2లో)

- ఇంటింటి తనిఖీలతో డూప్లికేట్ ఓట్లపై సమగ్ర చెక్
- ఇంటింటి తనిఖీలతో ఓటరు వివరాల ధృవీకరణ
- డిజిటల్ ఎన్యూమరేషన్ ఫారమ్‌తో సమాచారం సేకరణ
- ఆధార్ అనుసంధానంతో డూప్లికేట్ ఓట్ల గుర్తింపు
- చనిపోయిన, మారిన ఓటర్ల తొలగింపు ప్రక్రియ
- 18 ఏళ్లు నిండిన వారికి కొత్తగా నమోదు అవకాశం

# పెద్దపల్లిని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం

- ఎమ్మెల్యే విజయరమణారావు

- డా. కె.వి.రావు జ్ఞాపకార్థం కమాన్ నిర్మాణానికి భూమిపూజ



**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లి మున్సిపాలిటీని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు స్పష్టం చేశారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని 22వ వార్డులో ప్రముఖ వైద్యులు స్వర్గీయ డాక్టర్ కె.వి.రావు జ్ఞాపకార్థం నిర్మించ తలపెట్టిన కమాన్ నిర్మాణ పనులకు ఆయన భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వార్డు ప్రజలు ఎమ్మెల్యే విజయరమణారావు కు మంగళహారతుల తో ఘన స్వాగతం పలికారు. అనంతరం వార్డు (మిగతా 2లో)

# యధావిధిగా ప్రజావాణి



**సూర్య జగిత్యాల ప్రతినిధి**

2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నిలిచిన ప్రజావాణి కార్యక్రమం తిరిగి 23 సోమవారం నుండి నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. ఈ నెల 23-02-2026 సోమవారం నుండి జిల్లా కేంద్రం లోని కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణిని యథాతథంగా నిర్వహించి వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుంచి దరఖాస్తులు నేరుగా స్వీకరించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

## ఇంత నిర్లక్ష్యమా...

# ఇబ్బందుల పాలుచేస్తున్న బొగ్గు లారీలు

-బొగ్గు పడకుండా టార్పాలిన్ లు కట్టరా...!

-అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమే



**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి జరిగిందంటే...లారీలు, టిప్పర్లు ఉండవలసిందే....బొగ్గు రవాణా జరగవలసిందే...ఇది ప్రతి రోజు జరిగే తంతు ఇదే. లారీల ద్వారా బొగ్గు రవాణా జరుగుతుంది, కానీ రక్షణ చర్యలు మాత్రం లేవు. ప్రతిరోజు రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి చేయాలని, రక్షణ మర్చిపోతే, నీ జీవితం, కుటుంబం రోడ్డున పడుతుందని యాజమాన్యం సూచిస్తుంది. మరి లారీలు, టిప్పర్లు బొగ్గు రవాణా చేసే సమయంలో టాప్ పైన టార్పాలిన్లు వేయడం లేదు. బొగ్గు ఓవర్



లోడ్ వేసుకొని వెళ్తున్న క్రమంలో మూలమ లుపుల వద్ద, స్పీడ్ బ్రేకర్ల వద్ద, గుంత ల వద్ద బొగ్గు రోడ్డు పై పడుతుంది. దీనికి తోడు ద్విచక్ర వాహనదారుల కళ్ళల్లో పడడం జరుగుతుంది. రోడ్డు మీద బొగ్గు పెళ్లలు పడుతున్నాయి. దీంతో ప్రతి రోజు సింగరేణి ఉద్యో గులు, ఇతరులు కింద పడి తీవ్రంగా గాయపడ్డ సంఘటనలు కోకొల్లలు. మైనింగ్, సెక్యూరిటీ, విజిలెన్స్ లాంటి ఉద్యోగులు ఉన్న తమకు ఎందుకు లే అని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా డైరెక్టర్లు స్పందించి లారీలపై టార్పాలిన్లు వేసేలా అధికారులు పురమాయించాలని స్థానిక ఉద్యోగులు కోరుతున్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీవారి కల్యాణోత్సవం..

## - స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించిన మృత్యుంజయ ఆలయ కమిటీ

**సూర్య తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండల పరిధిలోని ఎల్ఎండి కాలనీలో ఆదివారం ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లింది. శ్రీ పద్మావతి వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో స్వామివార్ల కల్యాణ మహోత్సవం కన్నుల పండువగా సాగింది. లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ,



గ్రామం సుభిక్షంగా ఉండాలని నిర్వహించిన ఈ వేడుకకు భక్తులు వేల సంఖ్యలో పోటెత్తారు. ఆదివారం ఉదయం నుండే ఆలయంలో ప్రత్యేక పూజలు ప్రారంభమయ్యాయి. అర్చక స్వాముల వేద మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ శ్రీ పద్మావతి, వేంకటేశ్వర స్వామివార్ల కల్యాణం శాస్త్రోక్తంగా జరిగింది. భక్తుల గోవింద నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. ఈ మహోత్సవంలో భాగంగా శ్రీ మృత్యుంజయ మహాదేవాలయం సేవాసమితి ప్రతినిధులు స్వామివారికి పట్టువస్త్రాలను సమర్పించారు. సేవాసమితి అధ్యక్షులు చల్లా మోహన్ రెడ్డి, కార్యదర్శి సంగెం లక్ష్మణరావు, సహాయ ఆర్థిక కార్యదర్శి బట్టు కర్ణాకర్ నేతృత్వంలోని కమిటీ సభ్యులు పట్టువస్త్రాలను తలపై ధరించి, మంగళ వాయిద్యాల మధ్య వచ్చి స్వామివారికి అందజేశారు. కల్యాణం అనంతరం భక్తులందరికీ తీర్థ ప్రసాద వితరణ చేశారు. శ్రీవారి ఆశీస్సులతో కాలనీ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ ఈ క్రతువును నిర్వహించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో యూనియన్ రాష్ట్ర నాయకులు,దేవస్థానం నిర్వ హణ కమిటీ చైర్మన్ మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఒంటెల రవీందర్ రెడ్డి, ఆర్థిక కార్యదర్శి పోలు కిషన్,



సంయుక్త కార్యదర్శి జి.రమేష్ గౌడ్, మహాత్మా నగర్ గ్రామ సర్పంచ్ పొన్నాల సంపత్,ఉప-సర్పంచ్ కేతిరెడ్డి ఎల్లారెడ్డి, నాయకులు దారం శ్రీనివాస్ రెడ్డి,సంగేశీ లక్ష్మణరావు, చల్ల మోహన్ రెడ్డి, బట్టు కరుణాకర్‌తో పాటు ప్రజాప్రతినిధు



లు, అధికారులు, ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు, కాలనీవాసులు, వివిధ గ్రామాల ప్రజలు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

---

### 'ఖని' లో విషాదం

# -భర్త ప్రమాదవశాత్తు గాయపడి మృతి, మనస్తాపంతో భార్య ఆత్మహత్య

**సూర్య-గోదావరిఖని:**

పట్టణంలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. ప్రేమించి పెళ్లి చేసుకున్న దంపతులు అనుకోని ప్రమాదంతో ఒక్కసారిగా మృత్యువాత పడటం స్థానికంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. పోలీసుల కథనం ప్రకారం.. మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం చంద్రపల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి కంబాల భూమయ్య పెద్ద కుమారుడు కంబాల నరేష్ (34) సింగరేణిలో వారసత్వ ఉద్యోగంగా జీడీకే-1 ఇంక్లైన్‌లో ట్రామర్‌గా పనిచేస్తున్నాడు. 14 నెలల క్రితం నెన్నెల మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన తన దూరపు బంధువు లింగంపల్లి మమత (30)ను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. వీరు గోదావరిఖని పట్టణం ఉదయ్ నగర్‌లో అద్దె ఇంట్లో నివసిస్తున్నారు. శివరాత్రి సందర్భంగా దంపతులు జాగారం చేసి ఈ నెల 16న కాళేశ్వరం వెళ్లి తిరిగి ఇంటికి వచ్చారు.





అలసటతో నరేష్ ఇంట్లో విశ్రాంతి తీసుకుంటుండగా, మమత సమీప బంధువు వద్దకు నస్పూర్ వెళ్లింది. ఈ క్రమంలో 17న నరేష్ నిద్రమత్తులో మెట్లపై నుంచి జారి పడడంతో తలకు తీవ్ర గాయం అయింది. చెవుల నుంచి రక్తస్రావం కావడంతో ఇంటి యజమాని సమాచారం మేరకు మమత వెంటనే అతన్ని సింగరేణి ఆసుపత్రికి, అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం కరీంనగర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించింది. వైద్యులు తలకు బలమైన గాయం అయి రక్తం గడ్డకట్టిందని, శస్త్రచికిత్స అవసరమని తెలిపారు. శస్త్రచికిత్స అనంతరం నరేష్ స్పృహలోకి రాకపోవడంతో మమత తీవ్ర మనస్తాపానికి గురైంది. అదే రోజు కరీంనగర్‌లోని తీగలగుట్టపల్లి ప్రాంతంలో ఒంటిపై పెట్రోలు పోసుకుని నిప్పంటించుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఇదిలా ఉండగా, నరేష్ చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున 4 గంటల ప్రాంతంలో మృతి చెందాడు. మృతుని తండ్రి భూమయ్య ఫిర్యాదు మేరకు గోదావరిఖని వన్ టౌన్ సీఐ ఏ.ఇంద్రసేనారెడ్డి ఆదేశాల మేరకు ఎస్ఐ మనోహర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నరేష్ మృతదేహాన్ని పోస్ట్ మార్టం అనంతరం బంధువులకు అప్పగించారు. ఈ విషాద ఘటన గోదావరిఖని ప్రాంతంలో తీవ్ర చర్చనీయాంశమైంది. ప్రేమించి పెళ్లి చేసుకున్న దంపతులు అనుకోని ప్రమాదంతో మృతిచెందడం స్థానికులను కంటతడి పెట్టించింది.

---

# రామగుండం రాజకీయాల్లో కో-ఆప్షన్ హాట్‌టాపిక్

## -7వ డివిజన్ కార్పొరేటర్ గెలుపులో కీలక పాత్ర పోషించిన బత్తుల పోచయ్య ఆశలు

**సూర్య-గోదావరిఖని:**

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రాజకీయ వాతావరణం మరింత ఉత్కంఠభరితంగా మారుతోంది. 7వ డివిజన్ కార్పొరేటర్‌గా వేగోళపు రమాదేవి--గంగ శీను గెలుపులో ప్రధాన భూమిక పోషించిన బత్తుల పోచయ్య ఇప్పుడు కో-ఆప్షన్ సభ్యుడి పదవిని ఆశిస్తున్నట్లు పొలిటికల్ సర్కిల్ లో చెక్కర్లు కొడుతుంది. ఇటీవల జరిగిన రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచే కార్యక్రమాలు, ప్రచారంలో సమన్వయం, ఓటర్లను చైతన్యపరచడంలో పోచయ్య చేసిన కృషి స్థానికంగా విశేష చర్చనీయాంశమైంది. ముఖ్యంగా 7వ డివిజన్‌లో పార్టీ విజయానికి ఆయన వ్యూహాత్మక పాత్ర కీలకమైందని నాయకులు భావిస్తున్నారు. ఇప్పుడు కో-



ఆప్షన్ సభ్యుల ఎంపిక ప్రక్రియ దగ్గరపడుతుండటంతో పోచయ్య పేరు బలంగా వినిపిస్తోంది. ఆయన అనుచర వర్గం కూడా "పార్టీకి కష్టకాలంలో అండగా నిలిచిన నాయకుడికి గౌరవం ఇవ్వాలి" అని అభిప్రాయపడుతోంది. అయితే ఈ నియామకంపై అందరి దృష్టి రాజ్ ఠాకూర్ వైపే మళ్లింది. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆశీస్సులు ఎవరికివ్వబోతున్నారన్నది ఆసక్తికరంగా మారింది. స్థానిక రాజకీయ సమీకరణాలు, వర్గాల సమతుల్యత, పార్టీ భవిష్యత్ వ్యూహాలు అన్ని ఈ అంశాలను పరిగణలోకి తీసుకుని నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. ప్రస్తుతానికి ఇక్కడ ఐదుగురికి కో-ఆప్షన్ పదవి ఇచ్చేందుకు అవకాశం ఉండగా ఈ సంఖ్య పదికి చేరే అవకాశాలు కూడా లేకపోలేదు. పలువురు మాజీ కార్పొరేటర్ లతో పాటు మరికొంతమంది కో ఆప్షన్ పదవి ఆశిస్తున్నప్పటికీ, బత్తుల పోచయ్య పేరు ముందంజలో ఉందన్న చర్చ నగర రాజకీయాల్లో వేడెక్కిస్తోంది. తుది నిర్ణయం ఎలా ఉండబోతుందన్నదే ఇప్పుడు రామగుండం ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది.

---

# ఏప్రిల్ నుంచి 'సర్' ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

చనిపోయిన వారు, ఇతర ప్రాంతాలకు మారిన వారు, అనర్హులు లేదా ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓటు నమోదు చేసుకున్న వారి పేర్లను తొలగించే ముందు నోటీసులు జారీ చేసి తగిన పరిశీలన అనంతరం జాబితా నుంచి తొలగిస్తారు. అదే సమయంలో 18 ఏళ్లు నిండిన యువతకు కొత్తగా ఓటరు హక్కు నమోదు చేసుకునే అవకాశాన్ని కూడా ఈ సర్వేలో కల్పిస్తారు. నగర ప్రాంతాల్లో తక్కువ ఓటింగ్ శాతం నమోదవడానికి ఓటరు జాబితాలోని లోపాలే ప్రధాన కారణమని ఎన్నికల సంఘం భావిస్తోంది. డూప్లికేట్, ఫేక్ నమోదులు ఎన్నికల పారదర్శకతకు భంగం కలిగించే అవకాశముండటంతో, 'సర్' ద్వారా డిజిటల్ ఆధారిత పరిశీలనతో శుద్ధి ప్రక్రియను చేపడుతోంది. గతంలో కొన్ని రాష్ట్రాల్లో లక్షలాది అక్రమ ఓట్లను గుర్తించి తొలగించిన అనుభవంతో, తెలంగాణలో కూడా ఇదే తరహా సమగ్ర ప్రక్షాళన జరుగనుందని అధికారులు చెబుతున్నారు. బీఎల్వోలు ప్రతి ఇంటిని సందర్శించి ఎన్యూమరేషన్ ఫారంలు అందించి వాటిని నింపడంలో ఓటర్లకు సహాయం చేసి, ఫారంలు స్వీకరించిన తర్వాత రసీదులు ఇస్తారు. ఓటర్లు కూడా తమ ఓటరు కార్డులోని వివరాలు సరిగ్గా ఉన్నాయో లేదో పరిశీలించి అధికారులకు సహకరించాలని ఎన్నికల వర్గాలు విజ్ఞప్తి చేస్తున్నాయి. ఈ సమగ్ర ప్రక్రియతో ఓటరు జాబితా మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా మారి ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతం అవుతుందని ఎన్నికల అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# పెద్దపల్లిని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం

(మొదటి పేజీ తరువాయి)

కౌన్సిలర్ ఉప్పు స్వరూప - రాజు ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ దంపతులు ఎమ్మెల్యేను గజమాలతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వార్డుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని తెలిపారు. డాక్టర్ కె.వి.రావు గారు అందించిన సేవలను గుర్తుచేసుకుంటూ, వారి జ్ఞాపకార్థం కమాన్ నిర్మించడం అభినందనీయమని కొనియాడారు. వార్డు కౌన్సిలర్ ఉప్పు స్వరూప - రాజు గారు వార్డు అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ వహించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నుగ్గిళ్ల మల్లయ్య, వైస్ చైర్మన్ ముస్కాన్ నాజ్ నయ్యర్, కౌన్సిలర్లు శ్రీకాంత్, కొమ్ము సుధాకర్, అమ్రేష్, కమల్, గుజ్జుల కుమార్, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మి నరసింహా స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ రమణ, మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**సూర్య,రాయికల్**



మండలంలోని భూపతిపూర్ గ్రామం లోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన కళ్యాణ మహోత్సవం,బ్రహ్మోత్సవాల్లో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ,మాజీ మంత్రి జీవన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారికి ఘన స్వాగతం పలికారు. లక్ష్మీనరసింహ స్వామి వారి ఆశీస్సులు ఉండాలని వేదపండితులు వెంకట కృష్ణ,రమణ వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో రాయికల్ ఎస్సై సుదీర్ రావు,గ్రామ సర్పంచ్ గుర్రం భావన మహేందర్ గౌడ్,మండల వైస్ ప్రెసిడెంట్ జక్కుల సాగర్,హరీష్ బ్లాక్ కాంగ్రెస్ నాయకులు గోపి రాజిరెడ్డి,రాయికల్ పట్టణ కౌన్సిలర్లు రాకేష్ నాయక్,బత్తిని మహేశ్వరీ నాగరాజు వివిధ గ్రామాల సర్పంచ్ లు,నాయకులు నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా గొల్ల కేతమ్మ మల్లికార్జున స్వామి జాతర

**సూర్య, రాయికల్**



రాయికల్ మండలం కట్కాపూర్ గ్రామం,బీర్పూర్ మండలం రంగాసాగర్, కండ్లపెల్లి, మంగెల గ్రామాల మధ్యగల వెన్నెముద్దల గండి శ్రీ గొల్లకేతమ్మ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవం ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా భక్తులు మొదటిరోజు అధిక సంఖ్యలో పాల్గొని బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం జోగుకార్యక్రమం,మంగళవారం నాగవెల్లి పట్నం,అగ్ని గుండాలు ఉంటాయని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాలుగు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

సోమవారం 23 ఫిబ్రవరి 2026



# అటవీ-శాఖ భూమి కబ్జా...

**- అధికారుల కనుసందులోనే జరుగుతున్నాయా? - 30 సంవత్సరాలకు పైగా కబ్జాలో**

**- దహన సంస్కారానికి అనుమతించని అటవీ శాఖ అధికారులు**

**- దిక్కుతోచని స్థితిలో ఉన్న నిరుపేద కుటుంబం - అధికారులు నోటీసులకే పరిమితమా?**

**సూర్య,ముస్తాబాద్**

ముస్తాబాద్ మండలంలోని చిప్పలపల్లి గ్రామంలో అటవీ శాఖ భూములపై అక్రమ కబ్జాలు పెరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని అటవీ భూమిని కొంతకాలంగా ఓ వ్యక్తి అక్రమంగా ఆక్రమించుకుని బోర్లు త్రవ్వి,భూమిని చదును చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఇటీవల ఆ భూమిలో 30 సంవత్సరాల నుండి కబ్జాలో ఉన్న కొడిమ్యాల సతీష్ తండ్రి మరణంతో దహన సంస్కారాలు నిర్వహించేందుకు వచ్చిన కుటుంబ సభ్యులను, గ్రామ సర్పంచును కబ్జాదారు అడ్డుకొని దౌర్జన్యానికి పాల్పడ్డాడని బాధితులు,గ్రామస్తులు ఆరోపిస్తున్నారు."ఇది ప్రభుత్వ ఫారెస్ట్ భూమి అయినా, వ్యక్తిగత ఆస్తిలా ప్రవర్తిస్తూ బెదిరింపులకు దిగుతున్నారు"అని గ్రామస్తులు చెబుతున్నారు. స్థానికుల ప్రకారం,సంబంధిత వ్యక్తి ఫారెస్ట్ భూమిలో బోర్లు వేయడంతో పాటు భూమిని పూర్తిగా చదును చేసి సాగుకు సిద్ధం చేస్తున్నాడని సమాచారం. ఈ విషయంపై పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ,అటవీ శాఖ అధికారులు స్పందించలేదని గ్రామస్తులు వాపోతున్నారు.అక్రమ కబ్జాలు, బోర్లు,భూమి చదును వంటి చర్యలు చట్టవిరుద్ధమైనవని తెలిసినా,బాధ్యులపై ఎటువంటి చర్యలు



తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది. బాధిత కుటుంబం,గ్రామస్థులు సంబంధిత అధికారులపై విచారణ జరిపి, అక్రమ కబ్జాలను తొలగించి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.ఈ ఘటనపై అటవీ శాఖ అధికారులను సంప్రదించగా, "విషయాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం" అని పేర్కొన్నారు.కాగా, గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

**- బాధితుడు కొడిమ్యాల సతీష్ ఆవేదన....**

ప్రభుత్వ ఇచ్చిన భూమిలో తానే 30 సంవత్సరాలుగా కబ్జాలో ఉన్నానని ఫారెస్ట్ భూమిని స్థానికంగా ప్రభావశీలుడిగా పేరున్న గాడిచర్ల దేవయ్య అక్రమంగా ఆక్రమించుకుని జేసీబీలతో చదును చేసి,బోర్లు వేసి వ్యవసాయం చేస్తున్నాడని ఆరోపించాడు. ఈ విషయంపై గత కొంత కాలంగా అటవీ శాఖ,రెవెన్యూ శాఖ అధికారుల చుట్టూ తిరుగుతున్నా ఎలాంటి స్పందన లేదని వాపోయాడు."తనకు గుంట భూమి కూడా లేదు.నా తండ్రి దహన సంస్కారం ఎక్కడ చేయాలి?మా కుటుంబానికి జీవనాధారం అయిన భూమిని ఇలా ఆక్రమించుకుంటే మేమేం చేయాలి?"అని బాధితుడు కన్నీటి పర్యంతమయ్యాడు. పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా కేవలం పరిశీలిస్తామని చెప్పి వాయిదా వేస్తున్నారని పేర్కొన్నాడు.స్థానికులు కూడా ఈ కబ్జాపై ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. అటవీ భూమిపై బోర్లు వేయడం,పంటలు పండించడం చట్టవిరుద్ధమైతే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని అడుగుతున్నారు.సంబంధిత అధికారులు ఈ అంశంపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని భూమి సమస్యను పరిష్కరించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.



## పేదల స్వప్నంకు ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య, వేములవాడ**

సామాన్య ప్రజల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.ఆదివారం వేములవాడ పట్టణ పరిధిలోని 13, 26 వార్డు వేములవాడ అర్బన్ మండలం చంద్రగిరి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. లబ్ధిదారులకు నూతన వస్త్రాలు



అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు సొంత ఇల్లు కల్పించాలనే ప్రభుత్వ లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు చేస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి నివాస సౌకర్యం కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని అన్నారు.లబ్ధిదారులు కొత్త ఇళ్లలో సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ధర్నాను విజయవంతం చేయండి

**సూర్య, సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల పట్టణ ప్రజలకు, పరిసర గ్రామాల ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న మద్యం పాలసీని వ్యతిరేకిస్తూ నేడు జరిగే




ధర్నాను జయప్రదం చేయాలని ఏఐఎఫ్ టియుఎన్యూ కామ్రేడ్ సోమిశెట్టి దశరథం పిలుపునిచ్చారు.వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో అధికారంలోకి వచ్చిన వెంటనే బెల్ట్ షాపులను తీసివేస్తూ, మద్యంపై నియంత్రణ కొనసాగిస్తామని చెప్పి గత ప్రభుత్వ మాదిరిగానే వైన్ షాపులకు ముందస్తు టెండర్ నిర్వహించి విచ్చలవిడిగా మద్యం అమ్మకాలను ప్రోత్సహిస్తూ కేవలం మద్యంపై వచ్చే ఆదాయంతోనే ప్రభుత్వాన్ని నడపాలని చూస్తుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఎటువంటి చర్యలు చేపట్టనందున ప్రభుత్వ విధానాన్ని నిరసిస్తూ నేడు కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్టీయూ న్యూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుజ్జె దేవదాస్, సాలెంద్రి ఎల్లయ్యలు పాల్గొన్నారు.

## ఘన సన్మానం

**సూర్య, చందుర్తి**

చందుర్తి మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ యండి అజీమ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా రాజ్ న్యూస్



చీఫ్ బ్యూరో గా నియామకం ఐన సందర్భంగా చందుర్తి మండల ప్రెస్క్లబ్ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగాల తిరుమల్ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అజీమ్ మాట్లాడుతూ ప్రతి జర్నలిస్ట్ ప్రజలకోసం పోరాడాలని ప్రజలతో పాటు ప్రయాణం చేస్తూ, వారి బాగు చూడాలని ఎలాంటి ఇబ్బంది ఐన మీడియా మిత్రులు కలుగజేసుకొని ప్రజలకు మంచి చేయాలని ప్రసంగించారు. ఈ కార్యక్రమం లో చందుర్తి ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు లింగాల లింగయ్య, ఏనుగుల కృష్ణ వైస్ ప్రెసిడెంట్ రాజూరి విష్ణు,ప్రధాన కార్యదర్శి కొమురయ్య, కోశాధికారి మధు, కార్యదర్శి కార్తీక్, గంగాధర్, సహాయదారుడు గొట్టె మనోహర్, కార్యవర్గ సభ్యులు రాజూరి రఘురాం, యాకోబ్, సద్గుణ, నిశాంత్, శ్రీను, నందు రావు పాల్గొన్నారు.

## పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలో జరుగుతున్న పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాడి పంటలు సమృద్ధిగా పండి ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, స్వామి కృప ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు.

## బిజెపి ఎమ్మెల్యే నివాస ఘటనపై నిరసన

**సూర్య, సిరిసిల్ల టౌన్**



బిజెపి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి నివాసంపై జరిగిన దాడి ఘటనను తీవ్రంగా ఖండిస్తూ, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం బిజెపి సిరిసిల్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులపై దాడులు చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థపై దాడి చేసినట్లేనని,శనివారం రోజున ఎమ్మెల్యేని పరామర్శించడానికి వచ్చిన తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామచంద్ర రావుని అరెస్ట్ చేయడానికి చేసిన ప్రయత్నాలను ఖండిస్తున్నామని వారన్నారు.ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో బిజెపి ఎల్లప్పుడూ ముందుంటుందని, కాంగ్రెస్ పార్టీ దుర్వ్యవహారాన్ని ఖండిస్తూ ప్రజాస్వామ్య విలువలను కాపాడాలనే సంకల్పంతో రాజకీయ హింసకు ఎట్టి పరిస్థితుల్లోనూ స్థానం లేదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి కొండ నరేష్,మెరుగు శ్రీనివాస్,నరసయ్య,కనకయ్య, చొప్పదండి శ్రీనివాస్, దేవరాజ్,వెంకటేష్,కోడం రవి, ఆంకారపు రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలు

**సూర్య, తంగళ్లపల్లి**

తంగళ్ళపల్లి మండలం మండేపల్లి, సారంపల్లిలో సర్పంచ్‌లు గడగోని సాగర్, గుగ్గిళ్ళ లావణ్య ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత



వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు మాట్లాడుతూ.. ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సందీప్, వార్డు సభ్యులు ఖాదర్, భారతవ్వ, కాంగ్రెస్ మానవ హక్కుల యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు భరత్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు మునిగల రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అనుమతి లేకుండా ఇందిరమ్మ ఇండ్లు ఎలా నిర్మిస్తారో?

**- కేటీఆర్ సేన సోషల్ మీడియా అధ్యక్షుడు ఒరుపుల రాములు యాదవ్**

**సూర్య, ఇల్లంతకుంట**




పేదలకు ఇందిరమ్మ ఇండ్లను ఇచ్చిన అని గొప్పలు చెపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మాణానికి ఇసుకకు అనుమతి ఇవ్వకపోవడం లేదో చెప్పాలని మానకొండూరు నియోకవర్గ కేటీఆర్ యువసేన అధ్యక్షులు ఓరుపుల రాములు యాదవ్ డిమాండ్ చేశారు. పేరుకే ఇందిరమ్మ ఇండ్ల,నిర్మాణ పనులకు ఇసుక లేకపోవడంతో నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత కొన్ని రోజులుగా నిర్మాణాలు నిలిచి పోయాయని ఇల్లంతకుంట మండల స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకున్నవారేలేరని లబ్దిదారులు చెబుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం ఇందిరమ్మ ఇళ్లకు, మిగతా పనులకు ఇసుకకు అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# వైభవంగా శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం

**సూర్య,రాయికల్**

రాయికల్ మండలంలోని భూపతిపూర్ గ్రామంలో ఆదివారం నక్కలగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు.ఆలయ అర్చకులు కాకుస్తం వెంకట కృష్ణ, వెంకటరమణ పురోహితుల ఆధ్వర్యంలో మేళతాళాల నడుమ భక్తుల గోవిందనామ స్మరణ మధ్య స్వామి వారి కళ్యాణం కన్నుల పండువగా జరిగింది.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా తొలి మాజీ జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్, బీజేపీ జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ బోగ శ్రావణి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా యాచమనేని గంగారావు-రాధమ్మ జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు అన్నదాన వితరణ చేపట్టగా,బ్రహ్మోత్సవాలు ప్రారంభమైన రోజు నుండి యువమిత్ర యూత్ సభ్యులు భక్తులకు త్రాగునీరు అందించారు. కళ్యాణం అనంతరం స్వామి వారిని రథంపై ఎక్కించి, ఆలయం చుట్టూ రథోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుర్రం మహేందర్-భావన, ఉపసర్పంచ్ మూగల సంజీవచారి, నాయకులు జక్కుల చంద్రశేఖర్,జక్కుల సాగర్,ఏనుగు ముత్యం రెడ్డి,మంగళారపు లక్ష్మి నారాయణ, మహేశ్వర్ రావు, శేఖర్ రెడ్డి,వేణు, రమేష్ రెడ్డి,రాజశేఖర్,నలువాల రాము,ఆలయ కమిటీ సభ్యులు మహేష్,గంగాధర్,యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# బ్రహ్మోత్సవాలకు మాజీ మంత్రి కొప్పులకు ఆహ్వానం

**సూర్య వెల్గటూర్**

ఈ నెల 27తేదీ నుంచి వచ్చే నెల 4వ తేదీ వరకు జరిగే కిష్టనావుపేట శ్రీ నాగపెల్లి లక్ష్మీ నరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని ఆలయ కమిటీ చైర్మన్ నైనాల అజయ్ కరీంనగర్ లోని తమ స్వగృహంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను కలిసి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను ఆదివారం అందించారు.ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ నాయకులు కుమ్మరి వెంకటేష్, పూదరి రాజేందర్ ఉన్నారు.



# పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా గ్రామ ప్రజలు సహకరించాలి

**- సర్పంచ్ గోరు మంతుల ప్రవీణ్ కుమార్**

**సూర్య మెట్‌పల్లి రూరల్**

మండలంలోని వేంపేట్ గ్రామంలో గల అన్ని వార్డ్‌లో గల డ్రైనేజీలలో దోమల నివారణకు గ్రామ సర్పంచ్ గోరు మంతుల ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం దోమల మందు పిచికారీ చెయడం జరిగింది. అనంతరం ఆయాన మాట్లాడుతూ గ్రామ ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెత్తను డ్రైనేజీలో వేయకుండా గ్రామ అభివృద్ధికి అందరూ సహకరించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అల్లూరి సురేందర్ రెడ్డి, వార్డు సభ్యుడు జెల్ల శ్రీనివాస్ యాదవ్, బక్కి సోని కళ్యాణ్, గోరుమంతుల రఘు, amc డైరెక్టర్ పల్లి శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

**- తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



పెన్షనర్ల పెండింగ్‌లో ఉన్న సమస్యలను యుద్ధ ప్రాతిపదికగా పరిష్కరించాలని తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ డిమాండ్ చేశారు. టి.పి.సి.ఏ. జగిత్యాల జిల్లా శాఖ జిల్లా స్థాయి సమావేశం అసోసియేషన్ కార్యాలయం లో నిర్వహించగా పెన్షనర్ల సర్వీస్ రూల్స్ పుస్తకాలను సభ్యులకు హరి అశోక్ కుమార్ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడు తూ గత రెండేళ్లుగా రిటైర్ అయిన వారికి నేటికీ ప్రయోజనాలు అందక పోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నార న్నారు. దీర్ఘ కాలంగా అమలుకు నోచుకోని డి.ఎ.లు, పీఆర్సీ, తదితర డిమాండ్లను తమ రాష్ట్ర అధ్యక్షులు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును సచివాలయం లో కలిసి విన్నవించమన్నారు. వృద్ధాప్యంలో ఉన్న పెన్షనర్లు పోరుబాట పట్టకుండా చూడాల్సిన భాద్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ సమావేశంలో టి. పి. సి.ఏ. జిల్లా ప్రధాన కార్యదర్శి పి.హన్మంత్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ పెన్షనర్ల జిల్లా అధ్యక్షులు గౌరిశెట్టి విశ్వనాతం,వెలముల ప్రకాష్ రావు, కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం,జగిత్యాల యూనిట్ అధ్యక్షులు బి. రాజేశ్వర్, మెట్‌పల్లి అధ్యక్షులు మురళి,మల్యాల అధ్యక్షులు ఎం.డి. యాకూబ్, రాయికల్ అధ్యక్షులు వేణు గోపాల్ రావు, ధర్మపురి అధ్యక్షులు కే. గంగాదర్, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలి

**- సర్పంచ్ చిర్ర రజిత రమణాకర్**

**సూర్య పెగడపల్లి**



ఆరోగ్య సమస్యల నివారణ కోసం ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ చిర్ర రజిత రమణాకర్ అన్నారు. మండలంలోని నామాపుర్ గ్రామంలో ఆదివారంల శ్రీ రామాంజనేయ రజక సహకార సంఘం, ఆర్‌జి హాస్పిటల్ డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ హరిత కరీంనగర్ ఆధ్వర్యంలో ఉచిత మెగా ఆరోగ్య వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రజిత రమణాకర్ మాట్లాడుతూ ప్రజలు అనారోగ్యాల బారిన పడకుండా తమ ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలన్నారు. పలు రకాల ఆరోగ్య సమస్యలపై ఉచిత సేవలు అందిస్తున్నారని, శిబిరాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వైద్య శిబిరంలో ఉచితంగా బిపి, షుగర్ గుండె పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ విష్ణు, ఆలయ ఛైర్మెన్ వీరారెడ్డి, మాజీ సర్పంచ్ కరుణాకర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ సంతోష్, వెంకట రమణ, సంఘం అధ్యక్షులు రాగళ్ల కుమార్, జనార్ధన్, శ్రీకాంత్, కొండయ్య, హాస్పిటల్ మేనేజ్మెంట్ ఏడవెల్లి రమేష్, వీరాచారి పాల్గొన్నారు.

# వాల్మీకి ఆవాస విద్యార్థులకు స్కాలర్షిప్‌లు పంపిణీ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




సేవాభారతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాల్మీకి ఆవాస విద్యార్థులకు కెనడాలో నివాసముంటున్న వైద్య దంపతులు రూ. 42,000 స్కాలర్షిప్లను అందజేశారు. కెనడాలో వైద్యవృత్తిలో ఉన్న డా.తాటిపెల్లి అనురాగ్ డా.హారిక దంపతులు ఆవాసంలో విద్యను అభ్యసిస్తున్న 12 మంది మెరిట్ విద్యార్థులకు రూ.3500 చొప్పున మొత్తం రూ.42 వేలను కరీంనగర్‌కు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు కట్కం శ్రీనివాస్ ద్వారా ఆవాసంకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ నిరుపేద విద్యార్థుల కోసం గత 32 సంవత్సరాలుగా విలువలతో కూడిన విద్యను అందిస్తూ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్న వాల్మీకి ఆవాసానికి తమ వంతు చేయూతను అందించాలనే ఉద్దేశంతో నిరుపేద విద్యార్థులకు స్కాలర్షిప్‌ను అందించడం జరిగిందన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# అనాధ పిల్లలకు రూ 12,000 వేలు అందించిన సామాజిక సేవకులు సూరజ్ శివ శంకర్

**సూర్య జగిత్యాల**



అనారోగ్యంతో తల్లిదండ్రులను కోల్పోయి రెండు కుటుంబాలకు చెందిన వారి పిల్లలు అనాధలయ్యారు. సమాచారం తెలుసుకున్న జగిత్యాల జిల్లా కేంద్రంకు చెందిన సామాజిక సేవకులు సూరజ్ శివ శంకర్ తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం 12 వేల రూపాయలు అనాధ పిల్లల వద్దకు వెళ్లి అందించారు. పెద్దపెల్లి మండలంలోని కొత్తపెల్లి గ్రామానికి చెందిన కుడుదుల రవళి తల్లిదండ్రులు చనిపోయారు. కొత్తపెల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న రవళి వద్దకు వెళ్లి 6000 అందించారు. వేములవాడ పట్టణంలోని సుభాష్ నగర్‌కు చెందిన వెంగళ నవీన్ అనే భవన నిర్మాణ కార్మికుడు మూడు నెల క్రితం పని చేసే చోట కిందపడి కాలుకు దెబ్బలు తాకడంతో అనారోగ్యంతో ఇటీవల మరణించాడు. మృతునికి భార్య ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. సొంత ఇల్లు లేక ఇంటి యజమాని ఇంట్లో నుండి వెళ్ళగొట్టడంతో సిరిసిల్ల పట్టణంలోని నెహ్రూ కాలనీలో ఉన్న అంబా బాయి గుడి వద్ద గల ధర్మశాలలో ఆశ్రమం పొందారు. సూర్య శివశంకర్ వారి వద్దకు వెళ్లి తల్లి పిల్లలకు 6000 వేలు రూపాయలు అందించారు. ఈ కార్యక్రమంలో బంధువులు ఉన్నారు.

# మున్సిపల్ చైర్ పర్సన్‌కు సన్మానం

**సూర్య జగిత్యాల అర్బన్**




జగిత్యాల జిల్లా రియల్ ఎస్టేట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి-శ్రీనివాస్‌ని ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు, రంగు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి జమాల్, కొంక సత్యం, చందు, దుమల రాజ్ కుమార్, సంపత్, ఆకుల. నాగరాజు, చిట్యాల గంగరాజాం తదితరులు పాల్గొన్నారు.

# మినీ ట్యాంక్ బండ్ వద్ద 'ప్రాజెక్ట్ అమృత్'

**- మద్దుల చెరువులో శుభ్రత కార్యక్రమం**

**01 సూర్య కోరుట్ల**




శ్రీ సద్గురు మాతా సుదీక్ష జీ ఆదేశాల మేరకు, శ్రీ సద్గురు బాబా హారదేవ్ సింగ్ జీ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని సంత్ నిరంకారి మిషన్ ఆధ్వర్యంలో కోరుట్లలోని మద్దుల చెరువు (మినీ ట్యాంక్ బండ్) వద్ద శుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. హారదేవ్ సింగ్ జీ జీవితంలో ఇచ్చిన సేవా స్ఫూర్తిని కొనసాగిస్తూ ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. "స్వచ్ఛ జల-స్వచ్ఛ మనసు" అనే నినాదంతో ప్రపంచవ్యాప్తంగా జలాశయాల పరిశుభ్రతే తమ లక్ష్యమని పేర్కొన్నారు. సంత్ నిరంకారి మిషన్ బ్రాంచ్ 1257 ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నిరంకారి సేవాదల్ సభ్యులు, ముఖీ జీ మరియు భక్తులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

**పెద్దపల్లి**

సోమవారం 23 ఫిబ్రవరి 2026 5


# అందరికీ ఆమోదయోగ్యమైన ఈహెచ్ఎస్ అమలు చేయాలి

### -పీఆర్టీయూ టీఎస్ పునర్నిర్మాణ రాష్ట్ర కన్వీనర్ కర్రు సురేష్



**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ఉద్యోగ,ఉపాధ్యాయులు కోరుకున్నట్లుగా అందరికీ ఆమోదయోగ్యమైన ఈహెచ్ఎస్ (ఎంప్లాయి హెల్త్ స్కీం)ను అమలు చేయాలని పీఆర్టీయూ టీఎస్ పునర్నిర్మాణ రాష్ట్ర కన్వీనర్ కర్రు సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం త్వరలో ప్రవేశపెట్టనున్న ఎంప్లాయి హెల్త్ స్కీం అమలుకు కొన్ని సంఘాల నాయకుల సమక్షంలో విడుదల చేసిన ప్రతిపాదనల విషయంలో క్షేత్ర స్థాయిలో ఉద్యోగ, ఉపాధ్యాయుల నుండి తీవ్ర ఆక్షేపణలు వస్తున్నాయన్నారు. ముఖ్యంగా ఉద్యోగుల వాటా వారి మూలవేతనంలో1.5 శాతం ఇవ్వాలనే ప్రతిపాదన ఉద్యోగులందరికీ ఆమోదయోగ్యం కాదని మండిపడ్డారు. ఇది ఉద్యోగుల సంక్షేమం పై ప్రభుత్వం సహకరించనట్లుగా లేదని, ప్రభుత్వానికే కొందరు ఉద్యోగులు సహకారం అందించేటట్లుగా ఉందని విమర్శించారు. వెంటనే ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో ఉద్యోగ, ఉపాధ్యాయులు కోరుకున్నట్లుగా అందరికీ ఆమోదయోగ్యమైన, సమానమైన వాటా రూ.500 తీసుకొని ప్రతి సంవత్సరానికి మారే కేంద్ర ప్రభుత్వ హెల్త్ స్కీం రేట్ల స్లాబ్ ల ప్రకారం హాస్పిటల్ కు చెల్లించే విధంగా, ఏ కార్పొరేట్ హాస్పిటల్లోనైనా నగదు రహిత చికిత్స చేసుకొనే విధంగా తక్షణమే అమలు చేయాలని ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ పునర్నిర్మాణ రాష్ట్ర కన్వీనర్ కర్రు సురేష్ డిమాండ్ చేశారు. ఉద్యోగ,ఉపాధ్యాయ సంక్షేమం పట్ల చిత్తశుద్ధితో ఈహెచ్ఎస్ అమలుకు ముందుకు వచ్చిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ప్రభుత్వం ఒక మంచి ఆలోచనతో అమలు చేస్తున్న ఆరోగ్య పథకం ఆదిలోనే ఆటంకం కలుగకూడదననే ఉద్దేశ్యంతో క్షేత్ర స్థాయిలో ఉద్యోగ, ఉపాధ్యాయుల అభిప్రాయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వస్తున్నామని తెలిపారు. కమిటీల పేరుతో కాలయాపన లేకుండా వెంటనే ఉద్యోగ, ఉపాధ్యాయులందరికీ అనుకూలమైన ఆరోగ్య పథకాన్ని తక్షణమే అమలు చేసి, ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల సంక్షేమం పట్ల చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కోరారు.

# ఘనంగా లార్డ్ రాబర్ట్ బాడెన్-పావెల్ 169వ జయంతి వేడుకలు

**సూర్య-గోదావరిఖని**




పట్టణంలోని బెడెన్ పావెల్ పార్క్‌లో ఆదివారం ది భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ వ్యవస్థాపకులు లార్డ్ రాబర్ట్ బాడెన్-పావెల్ 169వ జన్మదినోత్సవం, వరల్డ్ థింకింగ్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సింగరేణి రామగుండం ఏరియా-1 ఎస్ఓటు జీఎం కె.చంద్రశేఖర్ హాజరై బెడెన్ పావెల్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి ఘటించారు. అనంతరం భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ జెండాను ఆవిష్కరించారు. వివిధ పాఠశాలల నుంచి వచ్చిన సుమారు 200 మంది స్కౌట్స్, గైడ్స్‌తో కలిసి సింగరేణి శాంతి-ప్రగతి యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి చంద్రశేఖర్ మాట్లాడుతూ బెడెన్ పావెల్ ప్రపంచ చరిత్రలో ఒక నూతన ఒరవడిని స్థాపించి, నిస్వార్థ సేవకు మార్గదర్శకుడిగా నిలిచారని కొనియాడారు. విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ, సేవాభావం, దేశభక్తి వంటి విలువలను స్కౌటింగ్ ద్వారా అలవర్చడం గొప్ప విషయమని అన్నారు. స్కౌటింగ్‌లో అవసరమైన మెలుకువలు, ప్రాణా పాయ పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఆదివారం కూడా కార్యక్ర మంలో పాల్గొన్న స్కౌట్ అండ్ గైడ్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఫస్ట్ ఎయిడ్ చికిత్సపై అవగాహన కల్పించడంతో పాటు, ఉదయం నుండి సాయంత్రం వరకు వివిధ ఆటల పోటీలు, శిక్షణ తరగతులు నిర్వహించారు. ఇంకా ఈ కార్యక్రమంలో అధికారుల సంఘం అధ్యక్షులు కోలా మల్లేశం, ఏఐటీయుసి బ్రాంచ్ సెక్రటరీ రంగు శ్రీను, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ నాగుల వేణు, సీనియర్ పిఒ హనుమం తరావు, స్కౌట్స్ అండ్ గైడ్స్ మాస్టర్లు గట్టుమల్లు, కె.బుచ్చయ్య, ఎ.దేవేందర్, డి.కుమార్, జే.రవీందర్, సాంబయ్య, ఎం.డి.భషీర్, నిజాముద్దీన్, శశికళ, లక్ష్మి కుమార్, జ్యోతి, నీలిమ, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా షిర్డి సాయిబాబా మందిర ఏకోనవింశత్ (19)వ వార్షికోత్సవ వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం సెంటినరీకాలనీ లోని శ్రీ కోదండ రామాలయం- శ్రీ షిర్డీ సాయిబాబా మందిరం లో శ్రీ షిర్డీ సాయిబాబా మందిర ఏకోనవింశత్ (19)వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం 05.00 గంటలకు నగర సంకీర్తన, 06.30 గంటలకు త్రయోదశ కలశ స్థాపనము(విశేష అభిషేకం), 08.30 గంటల నుంచి స్థాపిత దేవతల పూజ నిత్యహవనము, 11.30 గంటలకు పూర్ణాహుతి, మధ్యాహ్నం 12.00 గంటలకు మధ్యాహ్న హారతి, అన్నప్రసాద వితరణ, సాయంత్రం 06.45 గంటల నుండి(అవబృదోత్సవము), పల్లకి సేవ, భజన, పవళింపు సేవ, సేజ హారతి కార్యక్రమాలను నిర్వహించారు. పూజారులు గోవర్ధనగిరి శ్యామసుందరాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## 'ఖని' ప్రభుత్వ ఆసుపత్రి కూడలిలో చీకట్లు చెదిరాయి

### -మేయర్ మహంకాళి స్వామి చొరవతో హై మాస్ట్ లైట్‌కు విద్యుత్ కనెక్షన్

**సూర్య-గోదావరిఖని**



రామగుండం నగర మేయర్ మహం కాళి స్వామి చొరవతో గోదావరిఖని ప్రభుత్వ సార్వజనిక ఆసుపత్రి ప్రవేశద్వారం ఎదురుగా ఉన్న నాలుగు రోడ్ల కూడలిలో నెలకొన్న అంధకారం ఆదివారం తొలగింది. నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఇప్పటికే హై మాస్ట్ లైట్ ఏర్పాటు చేసినప్పటికీ, సమీపంలో ఎన్‌పీడీసీఎల్ లైన్ లేకపోవడంతో విద్యుత్ కనెక్షన్ ఇవ్వడంలో జాప్యం చోటు చేసుకుంది. ఈ ప్రాంతం ప్రధాన రహదారి కావడంతో రాత్రివేళల్లో వాహనదారులు, అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రికి చేరుకునే రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విష యం మేయర్ దృష్టికి రావడంతో వెంటనే స్పందించిన ఆయన ఎన్‌పీడీ సీఎల్ అధికారులతో మాట్లాడి తక్షణమే విద్యుత్ సరఫరా కల్పించాల్సిందిగా ఆదేశించారు. మేయర్ ఆదేశాల మేరకు స్పందించిన అధికారులు ప్రభుత్వ ఆసుపత్రికి సరఫరా అయ్యే లైన్ నుంచే హై మాస్ట్ లైట్‌కు కనెక్షన్ ఇచ్చారు. దీంతో ఆదివారం నుంచి కూడలి అంతా వెలుగుతో కళకళలాడుతోంది. ఆసుపత్రికి వచ్చే ప్రజలు, వాహనదారులు మేయర్ చొరవను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాన కూడలిలో వెలుగు ఏర్పడటంతో రాత్రి వేళల్లో భద్రతా పరిస్థితులు కూడా మెరుగు పడనున్నాయి.

## కొండిల్ల సదానందంకు 'ఉయ్యాలవాడ నరసింహారెడ్డి' సేవా పురస్కారం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కరాటే, కుంగ్‌ఫూ రంగాల్లో విశేష సేవలందిస్తున్న గ్రాండ్ మాస్టర్ కొండిల్ల సదానందంకు ప్రతిష్టాత్మక 'ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పురస్కారం-2026' వరించింది. శ్రీ వాజ్‌పేయి అద్వానీ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ అవార్డుకు ఆయన్ను ఎంపిక చేసినట్లు ట్రస్ట్ చైర్మన్ పలకోని పీరారెడ్డి తెలిపారు.గత 30 ఏళ్లుగా పెద్దపల్లి జిల్లాలోని కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు సదానందం కుంగ్‌ఫూ, కిక్ బాక్సింగ్, సెల్ఫ్ డిఫెన్స్ (ఆత్మరక్షణ) విద్యల్లో శిక్షణ ఇస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి, వారిని మట్టిలో మాణిక్యాలుగా తీర్చిదిద్దుతున్న ఆయన సేవలను గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు పీరారెడ్డి పేర్కొన్నారు.

## రూ.24 కోట్లతో ఆర్ అండ్ బి రోడ్డు మరలింపు

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 విస్తరణ ప్రాజెక్ట్ కొరకు ఆర్ అండ్ బి రోడ్డు మరలింపు పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. పెద్దపల్లి-మంథని ప్రధానరహదారిలోని లద్నాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం పక్క నుండి రాజాపూర్ గ్రామాన్ని అనుకోని తిరిగే ఆర్ అండ్ బి రోడ్డు కు ఈ రోడ్డు మరలింపు జరుగుతుంది. 1.6 కిలోమీటర్ల దూరంతో రోడ్డు మరలింపు పనులను ఆర్ అండ్ బి కాంట్రాక్టర్ పిడిఆర్ ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. దీనికి గాను సింగరేణి యాజమాన్యం రూ.24 కోట్లు చెల్లిస్తుంది. రాబోయే కాలంలో ఇందులో 800 మీటర్ల రోడ్డును తిరిగి తొలగిస్తారు. నేషనల్ గ్రీన్ హైవే రోడ్డు పూర్తి అయినప్పుడు, మరో మారు రోడ్డు డైవర్షన్ జరిగే అవకాశం ఉంటుంది.

## డివైడర్ పనులు ప్రారంభం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీ ప్రధాన రహదారిలో డివైడర్ పనులు ప్రారంభమయ్యాయి. పన్నూర్ క్రాస్ రోడ్డు నుంచి మార్కెట్ రోడ్డు తెలంగాణ చౌరస్తా వరకు మొదట డివైడర్ పనులు కొనసాగుతాయి. ఆర్ అండ్ బి కాంట్రాక్టర్ మల్క రాజేశం ఆధ్వర్యంలో ఈ పనులు కొనసాగుతున్నాయి.

## రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్న లయన్స్ క్లబ్ డైరెక్టర్ గంట

**సూర్య, సెంటినరీ కాలనీ**



కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో లో బేగంపేట గ్రామానికి చెందిన గుండా సత్యయ్యకు అత్యవసరంగా "O" పాజిటివ్ రక్తం అవసరమని తెలిసిన వెంటనే మాజీ జడ్పీటీసీ, లయన్స్ క్లబ్ డైరెక్టర్ గంట వెంకటరమణారెడ్డి స్పందించి స్వచ్ఛందంగా రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. అత్యవసర సమయంలో చేసిన ఈ రక్తదానం ద్వారా ఒక ప్రాణాన్ని కాపాడే అవకాశం ఉంటుందని వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు గంట వెంకటరమణారెడ్డి ని అభినందిస్తూ, వారి సేవా భావాన్ని కొనియాడారు.

## ఇళ్ల మధ్యలో డంపిగ్ యార్డ్ ను తలపిస్తున్న చెత్త

**సూర్య మల్లాపూర్**



మండలంలోని కుస్తాపూర్ గ్రామం లో పారిశుధ్యం పడకేసింది. మండల అధికారుల పర్యవేక్షణ లోపంతో పల్లెలు కనీసం పారిశుధ్య పనులకు నోచుకోవడం లేదు. ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లు ఇళ్ల మధ్యలో, పాఠశాల ఆవరణలో ఎక్కడ చూసినా ప్లాస్టిక్ కవర్లు, చెత్త కుప్పలుకుప్పలుగా దర్శనమిస్తున్నాయి. అక్కడక్కడ కాలనీల్లో చెట్ల మధ్య చెత్త ఇరుక్కోవడంతో పాటు మురుగుతో కంపు కొడుతోంది. దాంతో ఈగలు, దోమల బెడదకూడా ఎక్కువవుతోందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి పారిశుధ్య పనులకై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా వుంది.

## రైతులకు రైతు బంధు, యూరియా ఇవ్వకుండా అరిగోస పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**- ఇల్లంతకుంట ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ ఏంద్ర చందన్**

**సూర్య, ఇల్లంతకుంట**



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో అధికారంలోకి వస్తే రైతుబంధు పెంచుతూ రూ.15 వేలు ఇస్తానని చెప్పి గద్దేనెక్కాక, పూర్తిగానే ఎగనామం పెట్టడంతో పాటు, యూరియా ను కూడా అందించకుండా రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం అరిగోస పెడుతుందని ఇల్లంతకుంట మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఏంద్ర చందన్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రైతులను మోసం చేస్తూ కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఏదేని ఎన్నికలు రాగానే మాయమాటలతో ఓట్లు వేయించుకుంటుందన్నారు. రైతుబంధు ఇవ్వకుండానే కాకుండా, రైతులకు యూరియా కూడా ఇవ్వని పరిస్థితి దాపూరించిందన్నారు. షాపుల్లో లేని యూరియా యాప్ లో ఇస్తూ రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైన రైతులకు రైతుబంధు, యూరియాను అందించి రైతుల బాధను తీర్చాలని డిమాండ్ చేశారు.

## గ్రామీణ స్థాయి క్రీడలను ప్రోత్సహించాలి సర్పంచ్

**సూర్య, గొల్లపల్లి**




గ్రామీణ స్థాయి క్రీడలను ప్రోత్సహించాలనీ సర్పంచ్ కాసారపు భవానిఅన్నారు. జగిత్యాల జిల్లా రాఘవపట్నం గ్రామంలో వాలీబాల్ క్రీడాకారులకు సర్పంచ్ కాసారపు భవాని-అరవింద్ గౌడ్ జెర్సీ, వాలీబాల్ మరియు నెట్, ఫ్లడ్ లైట్స్,స్పాన్సర్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి సర్పంచ్ మాట్లాడుతూ చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలనీ, రాబోయే రోజులలో మండల స్థాయి జిల్లా స్థాయి క్రీడల్లో గౌడ్, గంగాధర్, మధు, శ్రీకాంత్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## దుర్గామాత ఆలయ ఆవరణ సీసీ నిర్మాణానికికి సహకారం అందించిన శ్రీనివాసరావు

**సూర్య ఎండపల్లి**



మండల కేంద్రంలోని దుర్గమాత ఆలయం ఆవరణలో చుట్టూ సీసీ పనులు ఉన్నాయని ఆలయ కమిటీ సభ్యులు పీ.ఎస్.ఆర్‌కు తెలియ జేయగా వారు సానుకూలంగా స్పందించి సిసి నిర్మాణ పనుల కోసం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొనుగోటి శ్రీనివాస్ రావు సుమారు రూ.2 లక్షలు విరాళంగా అందించారు. ఈ నిర్మాణానికి సహకరిస్తున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ నాయకులు మహ్మద్ బషీర్లకు ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ఇందిరమ్మ ఇల్లుకు ముగ్గు..

**సూర్య, గొల్లపల్లి**



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం గంగదేవిపల్లె గ్రామంలో తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశానుసారం గంగాదేవిపల్లె గ్రామంలో బాల్సాని జామున లక్ష్మణ్ ఇందిరమ్మ ఇల్లు ముగ్గు పోయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గంగాదేవిపల్లె సర్పంచ్ కొలకాని జలంధర్, మాజీ సర్పంచ్ బాల్సాని రాజు, ఉపసర్పంచ్ మని సాయి, రాఘవపట్నం సర్పంచ్ కాసారపు భవాని-అరవింద్ గౌడ్ గ్రామస్థులు పాల్గొన్నారు.

## సాయుధ పోరాటం చేసిన వీరానారి చాకలి ఐలమ్మ

**- చాకలి ఐలమ్మ సేవలు కొనియాడిన మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

**సూర్య గంగాధర**



తెలంగాణ సాయిదా పోరాటంలో అత్యంత చిలక పాత్ర పోషించిన వీరనారి చాకలి ఐలమ్మ అని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. గంగాధర మండలంలోని గర్షకుర్తి గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ భూమి భుక్తి వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం ఇరగెలిచిన అగ్నికానం ఎంతో మంది వీరనారులకు గోరుముద్దలు తినిపించి విప్లవ భావాలు నిప్పుల కొలమీ దొరల గుండెల్లో సింహస్వప్నం విసునూరు దొరల గుండెల్లో ఎదురించి పోరాటా యోధురాలు వీరనారి సకలి ఐలమ్మ వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కిస్టాపూర్ గ్రామంలో జన్మించింది 1940 - 1944 విష్ణురు దేశముకుల రజరకర్ల అరాచకాల వల్ల ఎదురు తిరిగి ఎర్ర జెండా పట్టింది ఈ భూమి నది పండించిన పంట నది అడగడానికి దొర ఎవ్వడు నా ప్రాణ పోయేవరకు పంట భూమి దక్కించుకుందన్నారు.కొంగు నడుముకు చుట్టి కొడవళ్ళు చేపట్టి ధీరోదాత్తగా నిలబడ్డది శివంగివలె గర్జించిందన్నారు.ఈకార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## వార్డు సభ్యుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తాం

**- వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్**

**సూర్య కరీంనగర్ రూరల్**

కరీంనగర్ జిల్లాలోని పలు గ్రామాలలో వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన పలువురు వార్డు సభ్యులను కలిసి వార్డు సభ్యుల సంక్షేమమే సంఘం లక్ష్యం అని తెలిపారు.త్వరలో రాష్ట్ర వ్యాపితంగా కమిటీలు వేసి వార్డు సభ్యుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిరంతరం ముందు ఉండి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీకాంత్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుల నాగుల సాంబయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్, ఉప సర్పంచ్‌లను సత్కరించిన సాక్షి టీవీ హైదరాబాద్ ఇంచార్జ్

**సూర్య, ముస్తాబాద్**



గ్రామాభివృద్ధి దిశగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సర్పంచ్ మట్ట వెంకటేశ్వర రెడ్డి,ఉప సర్పంచ్ తాళ్ల విజయ్ కుమార్ రెడ్డిలను సాక్షి టీవీ హైదరాబాద్ ఇంచార్జ్ మట్ట సాయి కిరణ్ రెడ్డి సంతోష్ రెడ్డి బ్రదర్స్ ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా సాక్షి టీవీ హైదరాబాద్ ఇంచార్జ్ మాట్లాడుతూ... గ్రామ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని,కొత్తగా ఎన్నికైన సర్పంచ్,ఉప సర్పంచ్‌లు గ్రామ సమస్యలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేయాలని కోరారు.నూతన సర్పంచ్ మాట్లాడుతూ... గ్రామంలో తాగునీరు,రహదారులు,పారిశుధ్యం వంటి మౌలిక వసతుల అభివృద్ధిపై దృష్టి సారిస్తామని హామీ ఇచ్చారు.ఉప సర్పంచ్ కూడా ప్రజలతో కలిసి పారదర్శక పాలన అందిస్తామని తెలిపారు.

## కట్ల శంకర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన సత్యప్రసన్నా రెడ్డి

**సూర్య రామడుగు**



రామడుగు మండలంలోని తిరమలాపూర్ గ్రామ మాజి సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కట్ల శంకర్ రెడ్డి శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులను కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న వెంకటరాం రెడ్డి పరామర్శించి శంకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సత్య ప్రసన్నారెడ్డి మాట్లాడుతూ 35 ఏళ్లుగా సర్పంచ్‌గా గ్రామానికి విశేష సేవలు చేశారని శంకర్ రెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీకి గ్రామానికి తీరని లోటని అన్నారు.ఈ కార్యక్రమంలో తాడిజెర్రి సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాజిరెడ్డిగంగాధర మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బుచ్చన్న కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు లక్ష్మణ్ సీనియర్ నాయకులు కట్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ మేయర్‌కు సన్మానం

**సూర్య కొత్తపల్లి, కరీంనగర్ రూరల్**



కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఘన విజయం సాధించి మేయర్‌గా కొలకాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్‌గా యాదగిరి సునీల్ రావు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా, అలాగే 49వ డివిజన్ కార్పొరేటర్‌గా ఎన్నం లక్ష్మీ-ప్రకాశ్ ఎన్నికైన సందర్భంగా విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ ఐక్య సంఘం శనివారం ప్రత్యేక సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించింది.కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు పాములపర్తి వేణుగోపాల చారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు నూతన ప్రజాప్రతినిధులకు పుష్పగుచ్ఛాలు అందించి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని నాయకులను కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఉదారం శ్రీనివాస్, గౌరవ సలహాదారు వేమునూరి కనుక చారి, ఉపాధ్యక్షులు శానగొండ నరేష్, అధికార ప్రతినిధి గోగులకొండ శ్రీనివాస్, జిల్లా ప్రచార కార్యదర్శి కరుణకంటి లక్ష్మీనారాయణ చారి, గంగాధర, కొత్తపల్లి, రామడుగు, చొప్పదండి మండలాల కన్వీనర్ దుంపటిపల్లి మురళి చారి, చొప్పదండి ప్రధాన కార్యదర్శి ఉదారం కనుక చారి, విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగి మేడిచెల్మి లక్ష్మయ్య చారి, విశ్రాంత ఉపాధ్యాయులు పెద్దపల్లి లక్ష్మయ్య చారి, బొంపెల్లి లక్ష్మీనారాయణ చారి, బొంపెల్లి దినేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మంగారిని దర్శించుకున్న మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్

**సూర్య, జమ్మికుంట రూరల్**



స్థానిక పట్టణంలోని కలియుగ దైవం శ్రీ పోతులూరి వీం బ్రహ్మేంద్ర స్వామి వారిని మున్సిపల్ చైర్మన్ మొలుగురి ప్రశాంత్ (దిలీప్) దర్శించుకున్నారు. కౌన్సిలర్లు ఒగ్గు రమేష్, చందా రాజులతో కలిసి ఆలయానికి చేరుకున్న ఆయనకు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. దర్శనం అనంతరం ఆలయ కమిటీ అధ్యక్షులు ఆకారపు రమేష్, కార్పెంటర్ అసోసియేషన్ అధ్యక్షులు జూపాక శ్రీనివాస్ మున్సిపల్ చైర్మన్‌ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. పట్టణ అభివృద్ధిలో స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అప్పుల భాస్కరాచారి, బొమ్మకంటి మోహనా చారి, మునిగంటి గోపి, కాసర్ల రవీంద్ర చారి,మునిగంటి నరేంద్ర చారి, ఇతర భక్తులు పాల్గొన్నారు.

## బేతిగల్‌లో వైభవంగా విగ్రహ ప్రతిష్టాపన ప్రథమ వార్షికోత్సవాలు

**- భక్తిశ్రద్ధలతో మారమ్మకు బోనాలు సమర్పించిన గ్రామస్తులు**

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలోని బేతిగల్ గ్రామంలో వెలిసిన భూలక్ష్మి - మహాలక్ష్మి, పోచమ్మ దేవతల విగ్రహ ప్రతిష్టాపన ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు జరిగే ఈ బ్రహ్మోత్సవాల్లో భాగంగా మొదటి రోజు గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో మారమ్మ దేవతకు బోనాలను సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ వీధులన్నీ భక్తుల కోలాహలం, ఆధ్యాత్మిక గీతాలతో మారుమోగుతున్నాయి. ఆలయ కమిటీ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం...ఈ ఉత్సవాలు ఈనెల 24వ తేదీ వరకు కొనసాగనున్నాయి. గ్రామమంతా ఆధ్యాత్మిక శోభ సంతరించుకోగా, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

## రామగుండం కార్పొరేషన్ 16వ డివిజన్ కార్పొరేటర్‌కు సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగుండం కార్పొరేషన్ 16వ డివిజన్ కార్పొరేటర్‌గా గెలుపొందిన మందల రమ-కిషన్ రెడ్డిని చిన్ననాటి మిత్రులు ఘనంగా శాలువాతో సన్మానించారు. వారి వారి అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు చెల్కల జవహర్, ఫారెస్ట్ కాంట్రాక్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు సుంకర విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# వరద కాలువలో కారు పడి వ్యక్తి మృతి

## - రమణారెడ్డి మృతి కేసులో పలు అనుమానాలు..

## - ప్రమాదవశాత్తు పడిందా? హత్యనా? ఆత్మహత్యనా ?





**సూర్య మల్యాల**

ఎస్సారెస్పీ వరద కాలువలో కారు పడి వ్యక్తి మృతి చెందిన ఘటన మల్యాలలో చోటుచేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పెగడపల్లి మండలం సుద్ధపల్లి గ్రామానికి చెందిన గ్రామానికి చెందిన బిజెపి నాయకుడు తీర్మాని రమణారెడ్డి ఈ నెల 18న ఇంటి నుంచి కారులో బయటకు వెళ్లి వస్తాననిబయలుదేరారు. తిరిగి ఇంటికి రాకపోవడంతో తన కుటుంబ సభ్యులు 19న పెగడపల్లి పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ అయినట్లు ఫిర్యాదు చేశారు. దీంతో పెగడపల్లి పోలీసులు సీసీ ఫుటేజ్ ఆధారంగా దర్యాప్తు చేయగ ప్రాథమికంగా దర్యాప్తు చేయగా మల్యాల సమీపంలోవరద కాలువలో కారు తేలినట్టు స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో వెంటనే ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు క్రేన్ సహాయంతో కారును మృతి దేహాన్ని వరద కాలువలో నుండిబయటకు తీశారు. అనంతరం మృతదేహాన్ని జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి రమణారెడ్డి ప్రమాద ఘటన ఆత్మహత్యాయత్నమా లేక ప్రమాదవశాత్తు కాల్వల్లో పడిందా? అని స్థానికంగా చర్చ జరు గుతోంది?.. మల్యాల క్రాస్ రోడ్ కు సమీపంలో ఉన్న వరద కాలువలు కారుతో సహా ఆనవాళ్లు మాత్రం కనబడడం లేదు. కారు మరోచోట ప్రమాదవశాత్తు క్రాస్ రోడ్ సమీపంలో ఉన్న వరద కాలువ లో పడిందా లేక మరోచోటపడి కొట్టుకు వచ్చి ఇక్కడ ఆగిపోయిందా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.. లేక హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించి వరద కాలువలో పడేశారా అన్న కోణంలో పోలీసులు తేల్చాల్సి ఉంది.

# నెల రోజుల్లో తల్లిదండ్రులు మృతి

## - అనాథలైన నలుగురు కూతుర్లు - సుద్దాలలో హృదయ విదారక ఘటన



**సూర్యకోనరావుపేట**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో విషాదం అలుముకుంది. నెల రోజుల వ్యవధిలోనే తల్లిదండ్రులు మృతి చెందడంతో నలుగురు కూతుర్లు అనాథలయ్యారు.ఇదే గ్రామానికి చెందిన ఎగదండి నర్సవ్వ (బుజ్జవ్వ) (55) శనివారం శనిగ చేనులో కోత పనులు చేస్తుండగా అకస్మాత్తుగా గుండె పోటుతో కుప్పకూలి మృతి చెందింది. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఘటనాస్థలికి చేరుకుని కన్నీరుమున్నీరుగా విలపించారు. ఇప్పటికే నెల రోజుల క్రితం ఆమె భర్త ఎగదండి బాబు (ఆటో డ్రైవర్) గుండెపోటుతో మృతి చెందాడు. భర్త మృతితో మానసికంగా కుంగిపోయిన నర్సవ్వ, కుటుంబ పోషణ కోసం కూలి పనులకు వెళ్లి ప్రాణాలు కోల్పోవడం గ్రామంలో మరింత విషాదాన్ని నింపింది.వీరికి మమత, స్వప్న, శ్వేత, సింధుజ అనే నలుగురు కూతుర్లు ఉన్నారు. భూమిలేని ఈ కుటుంబం కూలి పనులపై ఆధారపడి జీవనం సాగించేది. నెల రోజుల్లోనే తల్లిదండ్రులను కోల్పోయిన కూతుర్లు దిక్కుతోచని స్థితిలో మిగిలారు.బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సర్పంచ్ కుంటెల్లి నాగరాజు, మార్కెట్ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, గ్రామస్తులు కోరారు.

# వైభవంగా విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

## - పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**సూర్య చందుర్తి**

చందుర్తి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన మల్లికార్జున స్వామి ఆలయంలో విగ్రహా ప్రతి ష్టాపన మహోత్సవంలో ఆదివారం ప్రభుత్వ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు.ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ దాతలు, గ్రామస్తుల సహాయంతో ఆలయ నిర్మాణాన్ని చేపట్టడం అభినందనీయం పేర్కొన్నారు. ఆలయ నిర్మాణానికి ముందుకు వచ్చిన గ్రామపంచాయతీ పాలక వర్గం,గ్రామ అభివృద్ధిలో పాలుపంచు కుంటున్న ఎన్నారైలను అభినందించారు.సనాతన ధర్మ రక్షణతో పాటు, ఆధ్యాత్మిక చింతనను పెంపొందించేల ఆలయ నిర్మాణం చేపట్టార న్నారు. చందుర్తి మండల కేంద్రంలోని ప్రజలు సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉంటూ, రైతులకు సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడి పంటలు బాగుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పులి సత్యం, కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, గ్రామ శాఖ అధ్యక్షులు దారం రామచంద్రం,నాయకులు గొట్టే ప్రభాకర్, మోతే రాములు, మోతే బాబు, బొజ్జ మల్లేశం, చిలుక భూమేష్ పోతురాజు రవి ఆలయ కమిటీ సభ్యులు కత్తి తిరుపతి పులి నారాయణ, గుగ్గిల గంగాధర్, మర్రి మల్లేశం ఆలయ కమిటీ సిబ్బంది భక్తులు అతిపెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మల్లికార్జున స్వామి కృపా కటాక్షాలు అందరిపై ఉండాలి

## - షీప్ బ్రీడర్ కో ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ మల్లేశం యాదవ్

**సూర్య - మానకొండూర్**

కరీంనగర్ జిల్లా ప్రాథమిక గొర్రెల పెంపకదారుల సహకార సంఘం జిల్లా చైర్మన్ బాషవేణి మల్లేశం యాదవ్ శ్రీ మల్లికార్జున స్వామి వారి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆదివారం మండలం లోని రంగపేట గ్రామంలోని శ్రీ మల్లికార్జున స్వామి వారి ని దర్శించుకుని 10 వేల రూపాయలు ఆలయ కమిటీ కి విరాళంగా ఆయన అందజేశారు. కరీంనగర్ జిల్లా ప్రాథమిక గొర్రెల పెంపకదారుల సహకార సంఘం జిల్లా చైర్మన్, చేగుర్తి గ్రామ సర్పంచ్ బాషవేణి సరోజన-మల్లేశం యాదవ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా నిర్మాణం చేపట్టిన రంగపేట శ్రీ మేడలంబ కేతకంబ సమేత మల్లికార్జున స్వామి వారి దర్శనం చేసుకున్నామని,అద్భుతంగా గుడి నిర్మాణం చేపట్టిన రంగపేట గ్రామ ప్రజలకు ఆలయ కమిటీకి అభినందనలు తెలియజేశారు. స్వామి వారి కృపా కటాక్షాలు ప్రజలందరిపై ఉండి అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని స్వామి వారిని కోరుకున్నట్లు తెలిపారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ యాదవ సంఘం నాయకులు చైర్మన్ బాషవేణి మల్లేశం యాదవ్ ను అఖిల భారత యాదవ మహా సభ జిల్లా అధ్యక్షుడు నాగారపు సత్యనారయణ యాదవ్‌ను శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం జిల్లా యూనియన్ హడక్ కమిటీ సభ్యులు కాల్వ సురేష్ యాదవ్, దాడి ఆంజనేయులు యాదవ్, రంగపేట గ్రామ ఉపసర్పంచ్ వేల్పుల కొమురయ్య యాదవ్, గ్రామ గొర్ల కాపరుల సహకార సంఘం అధ్యక్షుడు రాపెల్లి రాకేష్ యాదవ్, ముక్కెర కొమురయ్య యాదవ్, దాడి లచ్చయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# అప్పుల బాధతో రైతు ఆత్మహత్య...

**సూర్యముస్తాబాద్**



ముస్తాబాద్ మండల పోతుగల్ గ్రామంలో విషాదం చోటుచేసుకుంది.కుటుంబాన్ని పోషించడానికి నగరానికి వెళ్లి కష్టపడి పనిచేసిన అనమేని ఆంజనేయులు అప్పుల భారాన్ని తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడ్డాడు.మృతుడి భార్య రజిత వ్యవసాయ కూలీగా పని చేస్తూ కుటుంబాన్ని నిలబెట్టేందుకు శ్రమిస్తోంది.దంపతులకు ఒక కుమారుడు(11),ఒక కుమార్తె(6) ఉన్నారు. కుమార్తె మానసిక వికలాంగురాలు కావడంతో ఆమె చికిత్స,సంరక్షణ కోసం కుటుంబం అప్పులు చేసింది.అనారోగ్య సమస్యలు పెరగడంతో అప్పుల భారం రోజురోజుకూ పెరిగింది.గ్రామంలో ఉపాధి అవకాశాలు లేకపోవడంతో మృతుడు హైదరాబాద్ నగరానికి వెళ్లి ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. వచ్చిన కొద్దిపాటి ఆదాయం కుటుంబ ఖర్చులు,ఔషధ వ్యయాలకు సరిపోకపోవడంతో అప్పుల ఒత్తిడి తీవ్రమై తట్టుకోలేక చివరకు ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.కుమార్తె వైద్యం,పిల్లల విద్య బాధ్యతలు దృష్ట్యా మృతుడి కుటుంబానికి ప్రభుత్వం తక్షణ ఆర్థిక సహాయం అందించాలని సర్పంచ్ పెద్దిగారి యాదమ్మ శ్రీనివాస్, తోట దర్మేందర్‌ని కోరారు.

# పశువైద్యుని నిర్లక్ష్యానికి బర్రె మృతి

## - రైతుకు రూ. లక్ష నష్టం

**సూర్య-అంతర్గాం**

మండలంలోని లింగాపూర్ గ్రామంలో పశువైద్య సేవల నిర్లక్ష్యంపై తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. గ్రామానికి చెందిన తిప్పని రాములు అనే రైతుకు సంబంధించిన బర్రె మృతి చెందిన ఘటన కలకలం రేపింది. వైద్యుడు సకాలంలో స్పందించకపోవడమే ఈ దుర్ఘటనకు కారణమని రైతు ఆరోపిస్తున్నాడు. ఈ మేరకు ఆదివారం రాములు తెలిపిన వివరాల ప్రకారం, తన బర్రె గత వారం రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండగా సంబంధిత పశువైద్యుడు పల్లె ప్రసాద్‌కు పలుమార్లు సమాచారం ఇచ్చినప్పటికీ స్పందించలేదని చెప్పారు. ఫోన్ చేసినా ఎత్తకపోవడం, గ్రామానికి రాకపోవడం వల్ల సరైన చికిత్స అందక బర్రె మృతి చెందిందని వాపోయారు. ఈ ఘటనతో తనకు సుమారు రూ.1 లక్ష ఆర్థిక నష్టం వాటిల్లిందని రాములు తెలిపారు. పశువులే తమ కుటుంబానికి ప్రధాన ఆదాయ వనరని, ఒక్క బర్రె మృతితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పేర్కొన్నారు. ఈ సంఘటనపై సంబంధిత ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి, నిర్లక్ష్యానికి కారణమైన వైద్యుడిపై తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే తనకు నష్టపరిహారం అందించాలని రైతు డిమాండ్ చేశారు. పశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి బాధిత రైతుకు న్యాయం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ ఘటన గ్రామంలో ఆందోళనకు దారి తీసింది.

# మద్యానికి బానిసై గ్రామ పంచాయతీ కార్మికుడు ఆత్మహత్య

**సూర్య ముత్తారం**



మద్యం మహమ్మారి ఒక నిండు ప్రాణాన్ని బలిగొనడమే కాకుండా, ఒక కుటుంబాన్ని రోడ్డున పడేసింది. ఈ విషాదకర సంఘటన ముత్తారం మండలం దర్యాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన చందా మొగిలి (43) గత 2019 నుండి గ్రామ పంచాయతీలో వర్కర్‌గా పనిచేస్తున్నాడు. మొగిలికి భార్య, ఇద్దరు కుమార్తెలు (మానస, మౌనిక) ఉన్నారు. అయితే, కొంతకాలంగా మొగిలి మద్యానికి బానిసై ప్రతిరోజూ ఇంటికి తాగి వచ్చి భార్యతో గొడవ పడేవాడు. అతని మానసిక స్థితి సరిగా లేకపోవడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తీసుకెళ్లగా, మద్యం మానేయాలని వైద్యులు సూచించినా అతను పట్టించుకోలేదు. ఈ క్రమంలోనే ఈనెల 21వ తేదీ (శనివారం) సాయంత్రం 6 గంటల ప్రాంతంలో మొగిలి మద్యం తాగి ఇంటికి వచ్చి భార్యతో గొడవపడి, ఇంట్లోకి వెళ్లి తలుపులు వేసుకున్నాడు. రాత్రి 10:30 గంటల సమయంలో గదిలోని దూలానికి చీరతో ఉరివేసుకొని ప్రాణాలు విడిచాడు. కుటుంబాన్ని పోషించాల్సిన యజమాని ఇలా క్షణికావేశంలో బలవన్మరణానికి పాల్పడటంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

# "హాస్టల్‌లో ఘోరం"..
# కుళ్లిపోయిన కూరగాయలతోనే వంటలు

**- నుస్తులాపూర్ హాస్టల్‌లో అస్తవ్యస్త పరిస్థితులు - వార్డెన్ గైర్హాజరు.. విద్యార్థుల భద్రత గాలికి**

**- హాజరు రిజిస్టర్‌లో ... విద్యార్థులు ఉన్నా.. క్షేత్రస్థాయిలో గైర్హాజరు**

సూర్య, తిమ్మాపూర్

తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామంలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహాన్ని గ్రామ సర్పంచ్ తుమ్మనపల్లి సంధ్య, శ్రీనివాస్ రావు ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో హాస్టల్ నిర్వహణలో జరుగుతున్న విస్తుపోయే నిజాలు మరియు తీవ్ర నిర్లక్ష్యం వెలుగులోకి వచ్చాయి.సర్పంచ్ హాస్టల్ లోని విద్యార్థుల హాజరు రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. రిజిస్టర్‌లో విద్యార్థులు ఉన్నట్లుగా హాజరు మార్క్ చేసినప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం విద్యార్థులు హాజరు కాలేదు. విద్యార్థులు లేకపోయినా ఉన్నట్లుగా చూపిస్తూ ప్రభుత్వ నిధులను పక్కదారి పట్టిస్తున్నారా అనే అనుమానాలు ఈ సందర్భంగా వ్యక్తమయ్యాయి.తనిఖీ సమయంలో వసతి గృహ వార్డెన్ విధుల్లో



లేకపోవడం గమనార్హం. వార్డెన్ పర్యవేక్షణ లేకపోవడంతో విద్యార్థులు హాస్టల్ వెలుపల ఇష్టానుసారంగా తిరుగుతున్నట్లు సర్పంచ్ గుర్తించారు. వార్డెన్ బాధ్యతారాహిత్యం వల్ల విద్యార్థుల భద్రత ప్రశ్నార్థకంగా మారిందని ఆమె మండిపడ్డారు.విద్యార్థులకు వడ్డిస్తున్న భోజనం నాణ్యతను పరిశీలించగా అత్యంత దారుణమైన పరిస్థితి కనిపించింది. వంట గదిలో వంట కోసం సిద్ధం చేసిన కూరగాయలు కుళ్లిపోయి, తీవ్రమైన దుర్వాసన వస్తున్నాయి. ఇలాంటి నాణ్యత లేని, పాడైపోయిన ఆహారం పెట్టడం వల్ల విద్యార్థులు రోగాల బారిన పడే ప్రమాదం ఉందని సర్పంచ్ ఆందోళన వ్యక్తం చేశారు. నిరుపేద విద్యార్థుల ఆరోగ్యంతో ఆడుకోవడం అత్యంత దారుణమని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.హాస్టల్‌లో వెలుగుచూసిన ఈ అవకతవకలు, అపరిశుభ్రత మరియు అధికారుల నిర్లక్ష్యంపై సర్పంచ్ తుమ్మనపల్లి సంధ్య శ్రీనివాస్ రావు తీవ్రంగా స్పందించారు. తక్షణమే జిల్లా స్థాయి అధికారులు స్పందించి, బాధ్యులైన వార్డెన్ మరియు సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు.

## జ్ఞాపకాల పల్లకిలో... మన్నెంపల్లి పూర్వ విద్యార్థులు

సూర్య, తిమ్మాపూర్

కాలం మారింది.. వయసు పెరిగింది.. వృత్తి రీత్యా ఎక్కడెక్కడో స్థిరపడ్డారు.. కానీ ఆ బాల్య స్నేహం మాత్రం చెక్కుచెదరలేదు. తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 2008-09 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు, దాదాపు (18 ఏళ్లు) సుదీర్ఘ విరామం తర్వాత 'పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం' పేరిట ఒక్కటయ్యారు. తమను ప్రయోజకులుగా తీర్చిదిద్దిన నాటి గురువులను విద్యార్థులు భక్తిశ్రద్ధలతో ఆహ్వానించారు. గురువులకు పూలమాలలు వేసి, శాలువాలతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేస్తూ కృతజ్ఞతను చాటుకున్నారు. తమ శిష్యులు ఉన్నత స్థానాల్లో ఉండటం చూసి గురువులు భావోద్వేగానికి లోనయ్యారు.పాఠశాల ఆవరణలో అడుగుపెట్టిన విద్యార్థులు ఒక్కసారిగా తమ బాల్య జ్ఞాపకాల్లోకి వెళ్ళిపోయారు. తరగతి గదులు, ఆటస్థలం, ఆనాటి అల్లరి పనులను గుర్తు చేసుకుంటూ ముచ్చటించుకున్నారు. ప్రస్తుతం వివిధ వృత్తుల్లో, వ్యాపారాల్లో, ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తమ కుటుంబ విశేషాలను ఒకరికొకరు ఆప్యాయంగా వివరించుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. "ఇంతటి గౌరవాన్ని అందించడం సామాన్యం కాదు. విద్యార్థులు కేవలం తమ ఎదుగుదలకే కాకుండా, సమాజానికి మేలు చేసే స్థాయిలో ఉండటం మాకు గర్వకారణం" అని అభినందించారు.కార్యక్రమం జ్ఞాపకాలు, భావోద్వేగాల మధ్య సాగింది. సామూహిక భోజనాలు చేసిన అనంతరం, గ్రూప్ ఫోటోలు దిగి ఈ జ్ఞాపకాన్ని బంధించారు. మళ్ళీ ఇలాగే తరచుగా కలుసుకోవాలని, ఒకరికొకరు అండగా ఉండాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, పూర్వ ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేశారు.



## రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ పోటీలలో కృష్ణవేణి విద్యార్థుల ప్రతిభ

సూర్య,రాయికల్

హైదరాబాదులో నిర్వహించిన సీఎం కప్ 2026 కిక్ బాక్సింగ్ పోటీలలో రాయికల్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచారు. కిక్ బాక్సింగ్ పాయింట్ ఫైట్ విభాగంలో పొడగంటి కృష్ణ గోల్డ్ మెడల్ సాధించి 20000 రూపాయలు రివార్డు అందుకున్నాడు.ఆర్.అక్షయ్ సిల్వర్ మెడల్ సాధించి15000 రివార్డ్ అందుకున్నట్లు పాఠశాల యాజమాన్యం తెలిపారు.ఇంతటి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ జూపల్లి తిరుపతి రావు,ప్రిన్సిపల్ జూపల్లి వేణుగోపాల్ రావు, కోచ్ డి.సంతోష్,ఉపాధ్యాయ బృందం అభినందించారు.



## పిల్లలకు చదువుతో పాటు భక్తి ఉండాలి

సూర్య, సెంటినరీ కాలనీ

పిల్లలకు చదువుతో పాటు భక్తి ఉండాలని సర్పంచ్ రేండ్ల శారదకుమారస్వామి అన్నారు. రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో శ్రీ సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పా టు చేసిన సత్య సాయి బాలవికాస్ కేంద్రం ను సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి ప్రారంభించారు. పిల్లలకు చదువు తోపాటు భక్తి ఉండాలని బాల వికాస్ కేంద్రం ప్రారంభించడం జరిగిందన్నారు. మొదటి రోజు 22 మంది పిల్లలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి భజన మండలి కన్వీనర్ నూక రమేష్, 8వ కాలనీ కన్వీనర్ శ్రీనివాస్ రెడ్డి,పెద్దపల్లి కో-ఆర్డినేటర్ జ్యోతి, హనుమంతరావు, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.



## ఉత్సవ రథానికి విరాళాలు ఇచ్చిన ఎన్నారైలు

సూర్య, చందుర్తి

చందుర్తి మండలకేంద్రంలో నూతనంగా నిర్మించిన శ్రీ మల్లికార్జున దేవాలయం లోని దేవత మూర్తుల విగ్రహాల ఊరేగింపు సేవను నిర్వహించడానికి ఉత్సవ రథానికి చందుర్తి మండలానికి చెందినఎన్నారైలు మోతే బాబు, లక్కర్స్ మహేష్ శంకరయ్య, మోతే రాములు విరాళాలు అందించారు. ఈ కార్యక్రంలో చందుర్తి మండల సర్పంచ్ పులి సత్యం, నాయకులు గొట్టె ప్రభాకర్, దారం రామచంద్రం, చిలుక త్రిభువన్, మర్రి మల్లేశం, మర్రి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగుల శంకరయ్య, వసంత రావు పాల్గొన్నారు.



## పీపుల్స్ యువసేన ఆధ్వర్యంలో విద్యార్థికి ఆర్థికచేయూత

సూర్య ధర్మారం



ధర్మారం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన యువతి సివిల్స్ ప్రిపరేషన్ కి పీపుల్స్ యువసేన సమాచారం మేరకు ధర్మారం ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ ఆర్థిక సహకారం అందించారు.కొత్తపల్లి గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన అజ్మీరా రాజేశ్వరి కుటుంబంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ చదువు పై మరియు క్రీడలలో అపార ఆసక్తితో కష్టపడి కోటి చాకలి ఐలమ్మ యూనివర్సిటీ ఉమెన్స్ హైదరాబాద్ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసుకొని, క్రీడలలో మూడు సార్లు జాతీయ స్థాయిలో రాణించి,గత కొన్ని నెలలుగా సివిల్స్ కి సన్నద్ధం అవుతుంది.ప్రిపరేషన్ కి అవసరమగు పుస్తకాల నిమిత్తం పీపుల్స్ యువసేన అధ్యక్షుడు మేకల సంజీవ్ ని సంప్రదించగా సేవాభావం కల్గిన స్థానిక ధర్మారం ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ ఈరవేణికి విద్యార్థి యొక్క పరిస్థితి చెప్పి సాయం చేయమని కోరగా తన వంతు సాయం గా రాజేశ్వరి పుస్తకాల కొరకు 5000(ఐదు వేల రూపాయలు) ఆర్థిక సహాయం జరిగింది. భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదిగి సామాజికంగా రుణం తీర్చుకోవాలని ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో పీపుల్స్ యువసేన అధ్యక్షుడు మేకల సంజీవ రావు, ఉప అధ్యక్షుడు గాజుల తిరుపతి, జాయింట్ సెక్రటరీ దాసరి లక్ష్మణ్,ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ ఈరవేణి,పీపుల్స్ యువసేన సభ్యులు బైకని నాగరాజు,కొమురయ్యా, ఒడ్నాల రాజ్ కుమార్, గుడెల్లి మహేష్,తుమ్మల రమేష్,వనం లక్ష్మణ్ మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## మూడేళ్లుగా ఒర్రెలో నిరుపయోగంగా బోరు మోటార్!

**- అధికారుల కళ్ల ముందే ప్రజాధనం వృథా**

సూర్య కోనరావుపేట



కోనరావుపేట మండల కేంద్రంలోని బస్టాండ్ పక్కన ఉన్న ఒర్రెలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన బోరు మోటార్ మూడేళ్లుగా నిరుపయోగంగా పడి ఉండటం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. ప్రతిరోజూ అదే మార్గంలో తిరిగే మండల పరిషత్ అధికారులు, గ్రామపంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ పరిస్థితిని గమనిస్తున్నప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గత ప్రభుత్వం ఆడిటోరియం నిర్మాణం కోసం బోరు మోటార్‌ను మంజూరు చేయగా,ఒర్రెలో బోర్ వేసి మోటార్ అమర్చారు. భారీ వర్షాల కారణంగా బోర్ పైపులు కుంటలోకి కొట్టుకుపోయి మోటార్ పనికిరాని స్థితికి చేరింది. అప్పటి నుంచి ఇప్పటివరకు దాన్ని పైకి తీయకపోవడం, మరమ్మతులు చేపట్టకపోవడం ప్రజాధనాన్ని వృథా చేసినట్టేనని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వేసవి సమీపిస్తున్న వేళా నీటి ఎద్దడి ముప్పు ఉన్న తరుణంలో ఈ బోరు మోటార్‌ను పునరుద్ధరించి వినియోగంలోకి తీసుకురావడం అత్యవసరమని గ్రామస్తులు అంటున్నారు. బస్టాండ్‌కు వచ్చే ప్రయాణికులకు, గ్రామ ప్రజలకు తాగునీటి సదుపాయం కల్పించాలని కోరుతున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బోరు మోటార్‌ను వెంటనే మరమ్మత్తులు చేసి అందుబాటులోకి తేవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## ఆలయ నిర్మాణానికి భూమి పూజ

సూర్య మల్లాపూర్



మండలంలోని కుస్తాపూర్ గ్రామంలో మార్కండేయ స్వామి ఆలయ నిర్మాణానికి పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు గంగుల శ్రీనివాస్, ఇరవత్తిని గంగాధర్, సర్పంచ్ జెల్ల రాజేశ్వర్, ఉపసర్పంచ్ సరికెల మహిపాల్, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, రామాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రతి ఆదివారం అంబేద్కర్ స్మరణం మరవద్దు

## - బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు సంపత్

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లాలో కేంద్రంలో ఆదివారం ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, హైదరాబాద్ కార్యవర్గసభ్యుడు, డిక్కి జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో డా.బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి జగిత్యాల జిల్లా బీఎస్పీ అధ్యక్షుడు .బొల్లం సంపత్ కుమార్, పూల మాల వేసి నివాళ్లు అర్పించి సేవలను స్మరించారు.అంబేద్కర్ దేశానికి అందించిన అమూల్యమైన సేవలు, సమానత్వం, న్యాయం సామాజిక సంస్కరణలో ఆలోచనలు, ఆశయాలను, ఆదర్శల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందటంతో పాటు స్మరించుకోవాలని కార్యక్రమం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్నామని నల్ల శ్యామ్ తెలిపారు. అంబేద్కర్ గురించి విస్తృతంగా తెలుసుకొనుటకు స్వచ్ఛందంగా ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఇట్టి కార్యక్రమం అందరూ హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఒకప్పుడు చదువు, పాఠశాల అన్నా భయందోళనలు సృష్టించి ఆ ఆలోచనే రాకుండా చేసిన నేపథ్యం నుంచి అంబేద్కర్ ఎన్నో అవమానాలు, హేళనలు, కష్టానష్టాలను ఓర్చుకొని కుటుంబాన్ని త్యాగం చేసి బహుజన జాతిలో వెలుగులు నింపారని గుర్తు చేశారు. ముఖ్య అతిథి సంపత్ మాట్లాడుతూ అంబేద్కర్ ని చరిత్రలో ఎంత ఎక్కువ తక్కువ చెయ్యలని ప్రయత్నిస్తే అంత ఎక్కువ కీర్తి ప్రపంచానికి చాటుటకు అంబేద్కర్ వారసులు సదా సిద్ధంగా ఉంటారని స్పష్టం చేశారు. భారత రాజ్యాంగం రాయాలంటే ఆనాడు ఎవరు కనిపించలేదని కేవలం అంబేద్కర్ మాత్రమే అన్ని అర్హతలు కలవారని కనువిప్పుతో రాజ్యాంగం రచన కమిటీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారన్నారు. అంబేద్కర్ వాదం బలంగా ఎక్కడైతే వినిపించి కనబడుతుందో ఆ కార్యక్రమలను నిర్వీర్యం చేయడానికి అంబేద్కర్ వ్యతిరేక శక్తులు కుట్రలు పన్నాగాలు పన్నుతారు అనేది బహుజనులు మరువద్దని కోరారు. ప్రతి ఆదివారం అంబేద్కర్ స్మరణం కార్యక్రమం కొన్ని కులాలకు మాత్రమే పరిమితం అని అసత్య ప్రచారం చేయడం చేస్తున్నారంటే అంబేద్కర్ వాదం ఇక్కడ బలమైన మార్పులకు పునాది వేసిందని విశ్వాసం వ్యక్తం చేశారు. గొప్ప కార్యక్రమం కోసం అందరూ బలంగా పోరాడాలని కోరారు. నల్ల శ్యామ్ కి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తక్కళ్ళ దేవయ్య, ఆనంతుల కాంతారావు,కంటె అంజయ్య ,బోనగిరి దేవయ్య, క్యాస జయపాల్ రెడ్డి, దాసరి లచ్చయ్య, దాసరి ప్రవీణ్, రుద్ర మనోహర్, బొల్లం ప్రభాకర్, చెనల్ల సుమన్, సంకె మహేష్, దాసండ్ల కమలాకర్, మారంపల్లి సదానందం, సుంకరిపల్లి అశోక్, దుర్గం మోహన్, గాజుల మోహన్, గజ్జెల రాజు,బంద్ర మల్లేశం,తదితర అంబేద్కర్ వాదులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధి పనులకు పోనుగోటి సహకారం

**సూర్య వెల్గటూర్**



మండలంలోని కిషన్రావుపేట శ్రీనాగపెల్లి లక్ష్మీ నరసింహస్వామి ఆలయ అభివృద్ధికి వెల్గటూర్ మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోనుగోటి శ్రీనివా సరావు తమ వంతు సహకారం అందించారని ఆలయ కమిటీ చైర్మన్ నైనాల అజయ్ తెలిపారు. ప్రతి పౌర్ణమికి ఆలయంలో గిరిప్రదక్షణ శాస్త్రోక్తంగా జరుగుతుందని,భక్తులు కొండ చుట్టూ తిరిగి ప్రదక్షిణలు చేయడానికి సరైన రోడ్డు లేకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నారాని రోడ్డు విస్తరణ కు సహకరించాలని ఆలయ కమిటీ చైర్మన్ నైనాల అజయ్, స్థానిక సర్పంచ్ కుమ్మరి సునీత-వెంకటేష్ పోనుగోటి శ్రీనివాసరావు ను కోరారు. వెంటనే స్పందించిన పీఎస్ఆర్ రోడ్డు విస్తరణ పనుల కై పొక్లెయిన్ పంపించడంతో ఆదివారం అభివృద్ధి పనులు చేపట్టారు.ఈ సందర్భంగా పీఎస్ఆర్ కు ఆలయ కమిటీ చైర్మన్ నైనాల అజయ్,సర్పంచ్ కుమ్మరి సునీత-వెంకటేష్, ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటిలింగాల ఆలయ కమిటీ చైర్మన్ పూదరి రమేష్,తరాల శివకుమార్, మాచర్ల రాజేందర్ అర్చకులు జగన్నాథం వినయ్ పాల్గోన్నారు.

## జగిత్యాల కవి కి హైదరాబాద్ లో సన్మానం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




జనజాగృతి కళా సమితి-కవి సాయంత్రం సోషల్ మీడియా గ్రూపు 8వ ఆత్మీయ సమ్మేళనం హైద రాబాద్ నాచారం లోని ప్రతిభ పాఠశాలలో ముక్కెర సంపత్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో జగిత్యాల పట్టణానికి చెందిన కవి వోదెల గంగాధర్ ని శాలువా, జ్ఞాపిక లతో ఘనంగా అతిథులు సన్మానించడం జరిగినది.వోదెల. గంగాధర్ జిల్లా గ్రామీణభివృద్ధి కార్యాలయం లో అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్నారు. హాజరైన ముఖ్య అతిథిఐ.ఏ.ఎస్. అధికారి శ్యాం ప్రసాద్ లాల్ మాట్లాడుతు జాతిని, సమాజాన్ని తట్టి లేపేది కవులే నని, సమాజం స్థితి గతులను మార్చే శక్తి రచయిత లకు ఉన్నదని, ఇలాగే కవులు, రచయితలు, కళాకారులు కృషి చేయాలనీ అన్నారు. సినీ గేయ రచయితలు మిట్టపల్లి. సురేందర్, మౌనశ్రీ మల్లిక్, అరుణోదయ నిర్మల, మందాడి. సుధాకర్ రెడ్డి ఇంకా పలువరు ప్రముఖులు మాట్లాడటం జరిగినది. రెండు రాష్ట్రాల నుండి కవులు, రచయితలు తదితరులు పాల్గొనడం జరిగినది. సన్మానం పొందిన కవి ని జిల్లాకి చెందిన మారం. విజయలక్ష్మి, గుండేటి. రాజు, మాడిశెట్టి. శ్రీమివాస్, వెన్న. మహేష్, రామగిరి. రమేష్, అయిత. అనిత, బండి విజయ్, పులి శ్రీను, నాలువల. అశోక్ ఇంకా పలువురు అభినందించడం జరిగినది.

## అభివృద్ధి పనుల బిల్లులు పెండింగ్

**-జగిత్యాల సబ్ ట్రెజరీలో నిలిచిన చెల్లింపులపై మాజీ సర్పంచ్ ఆవేదన**

**సూర్య కొడిమ్యాల**




కొడిమ్యాల మండలం హిమ్మత్రావుపేట గ్రామంలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో సిడిపి, ఎస్డీఎఫ్, 15వ ఆర్థిక సంఘం, డిఎమ్ఎఫ్టీ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనుల బిల్లులు ఇప్పటికీ చెల్లింపుకాకపోవడంతో మాజీ సర్పంచ్ కృష్ణారావు ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామంలో నిర్మించిన భవనాలు, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సౌకర్యాల అభివృద్ధికి సంబంధించిన చెక్కులను 2024 ఏప్రిల్ నెలలో జారీ చేసి జగిత్యాల సబ్ ట్రెజరీలో జమ చేసినప్పటికీ ఇప్పటివరకు ఖాతాల్లో నగదు జమ కాలేదని తెలిపారు. సంబంధిత అధికారులను పలుమార్లు కలిసినా స్పష్టమైన సమాధానం లభించలేదని పేర్కొన్నారు.అదేవిధంగా ఫ్లడ్ నిధులు, ఎన్ఆర్ఈజిఎస్ పనులకు సంబంధించిన బిల్లులు కూడా పెండిం గ్లోనే ఉన్నాయని చెప్పారు. చెల్లింపులు ఆలస్యం కావడంతో కాంట్రాక్టర్లు అప్పులు చేసి పనులు పూర్తి చేయాల్సి వచ్చిందని, కార్మికులకు వేతనాలు ఇవ్వడంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామా భివృద్ధి పనులు పూర్తయ్యి వినియోగంలో ఉన్నప్పటికీ బిల్లులు నిలిచిపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ప్రభుత్వం, సంబంధిత శాఖాధికారులు వెంటనే స్పందించి పెండింగ్ బిల్లులను విడుదల చేసి గ్రామానికి న్యాయం చేయాలని మాజీ సర్పంచ్ కృష్ణారావు డిమాండ్ చేశారు.

## చైర్మన్,వైస్ చైర్మన్ లకు సన్మానం

**సూర్య మెట్‌పల్లి**



మున్సిపల్ నూతన చైర్మన్, వైస్ చైర్మన్ లు మైలారపు లింబాద్రి, ఓంకారీ నవీన్ లను అన్నారపు వంశీ,నీలిమ దంపతులు. శాలువా తో సన్మానించి, చిరు జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత మూడు పర్యాయాలు ఐదుగురు మహిళలు మున్సిపల్ చైర్ పర్సన్ లుగా ఎంపికయ్యారని గుర్తుచేశారు. మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ స్థానం జనరల్ రావడంతో, మొట్టమొదటిసారి పురుషుల స్థానంలో మైలారపు లింబాద్రి మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ కేవలం ఆరు కౌన్సిలర్ స్థానాలను కైవసం చేసుకున్నప్పటికీ, లింబాద్రి మున్సిపల్ పీఠాన్ని దక్కించుకోవడం సంతోష దాయకం అంటూ కొనియాడారు. ఐదేళ్ల పదవి కాలాన్ని, చైర్మన్ వైస్ చైర్మన్ లు ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు.

## గౌడ యూత్ అధ్యక్షుడిగా రాజశేఖర్

**సూర్య పెగడపల్లి**



మండల కేంద్రంలో ఆదివారం గౌడ కులస్తుల ఆధ్వర్యంలో మండల యువజన సంఘ అధ్యక్షునిగా రాజారాం పల్లి గ్రామానికి చెందిన నాగుల రాజశేఖర్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా ఉయ్యాల రాజశేఖర్ గౌడ్ ఉపాధ్యక్షులుగా బత్తిని చంద్రశేఖర్ గౌడ్, జితేందర్ గౌడ్,బాలుసాని ప్రశాంత్ గౌడ్,రంగు ప్రభాకర్ గౌడ్, క్యాషియర్ గా గర్వంద సతీష్ గౌడ్, సంయుక్త కార్యదర్శి జాగిరి వెంకటరమణ గౌడ్,కార్యనిర్వాహ సభ్యులు తీగల వేణు గౌడ్,రంగు సాగర్ గౌడ్,గర్వందుల శేఖర్ గౌడ్, నేరెళ్ల మహేందర్ గౌడు, గర్వందుల రమేష్ గౌడ్,ముంజ మహిపాల్ గౌడ్, పూదరిమునీందర్ గౌడ్,నాగుల సాగర్ గౌడ్, కాసరపు గంగయ్య గౌడ్,ఉయ్యాల గణేష్ గౌడ్,భీమన్న గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నుకోగా మార్కెట్ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ కమిటీ సభ్యులను అభినందించారు.

## క్రీడాకారులకు జెర్సీ లు అందజేత

**సూర్య మల్లాపూర్**




మండలంలోని రేగుంట గ్రామ ంలో క్రీడాకా రులను ప్రోత్స హిస్తూ గ్రామానికి చెందిన యువ కుడు పంచిరి నవీన్ ఆల్ యూత్ అసోసియేషన్ స్పోర్ట్స్ క్లబ్ క్రీడాకారులకు ఆదివారం జెర్సీ లను అంద జేశారు. ఈ సందర్భంగా నవీన్ ను స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తీట్ల లహరి రాజేష్, ఉప సర్పంచ్ గణవేని నందిని మల్లేష్, వార్డ్ సభ్యులు బాస రాజారెడ్డి, మహ్మద్ భషీర్, కలుసాని రాజన్న, కత్తి నరేష్, నాయకులు రంగు రామ గౌడ్, సురకంటి తిరుపతి రెడ్డి, కాటిపల్లి నారాయణ రెడ్డి, స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య వెల్గటూర్**



మండలంలోని కిషన్రా వుపేట శ్రీ నాగపెల్లి లక్ష్మీ నరసింహస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్లను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తమ క్యాంపు కార్యాలయంలో ఆదివారం అవిష్కరించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ నైనాల అజయ్ తెలిపారు. ఈ ఆలయ బ్రహ్మోత్సవాలు ఈ నెల 27నుండి మార్చి నెల4వ తేదీ వరకు నిర్వహిస్తయినట్లు ఆలయ చైర్మన్ తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కుమ్మరి సునీత-వెంకటేష్, కోటిలింగాల ఆలయ కమిటీ చైర్మన్ పూదరి రమేష్,తరాల శివకుమార్, మాచర్ల రాజేందర్, దాసారపు రామచందర్ రావు తదితరులు పాల్గోన్నారు.

## అంబేద్కర్ నామస్మరణ....

**సూర్య గొల్లపల్లి**



అంబేద్కర్ అడుగు జాడ ల్లో యువత నడువాలని గొల్లపల్లి ఎస్సైకృష్ణ సాగర్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలో ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నామ స్మరణనీ ఆదివారం సామజిక సేవ కార్యకర్త గంగాధర మధుసూదన్ ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా గొల్లపెల్లి మండల ఎస్సై యం. కృష్ణ సాగర్ రెడ్డి హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళు లు అర్పించారు. అనంతరం అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు,యూత్ నాయకులు పాల్గొన్నారు.

# చట్ట సభల్లో యాదవులకు రిజర్వేషన్స్ కల్పించాలి

## - యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు మల్లేష్ యాదవ్

**సూర్య, రాయికల్**

చట్ట సభల్లో యాదవులకు ప్రభుత్వం రిజర్వేషన్స్ కల్పించాలని యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బల్కం మల్లేష్ యాదవ్ అన్నారు. రాయికల్ పట్టణం లో ఏర్పాటు చేసిన యాదవ సంఘం సమావేశం లో ఆయన మాట్లాడుతూ జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్ నాయకత్వం లో హైదరాబాద్ లో ఈనెల-28 న జరిగే దక్షిణ భారత యాదవ ప్లీనరీ ని విజయవంతం చేయాలని అన్నారు. రాజ్యాధికారం ద్వారానే యాదవులకు,బిసి లకు గుర్తింపు లభిస్తుందని,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యాదవులకు, బి.సిలకు జనాభా ప్రాతిపదికన చట్ట సభల్లో రిజర్వేషన్ లు కల్పించాలని



అన్నారు.తెలంగాణ లో యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేసి,సంవత్సరానికి 500 కోట్లు కేటాయించాలని,50 సంవత్సరాలు దాటిన గొర్రెల,మేకల,పశువుల కాపరులకు నెలకు 5 వేల పెన్షన్ ఇవ్వాలని అన్నారు.హక్కుల సాధనకై ఉద్యమించాలని ఉద్యమాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు.ఈనెల-28 హైదరాబాద్ తెలుగు విశ్వవిద్యాలయంలో జరిగే దక్షిణ భారత దేశ యాదవ ప్లీనరి కి జిల్లా నలుమూలల నుండి వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని,ఆత్మగౌరవాన్ని చాటాలని కోరారు.ఈ కార్యక్రమం లో యాదవహక్కుల పోరాట సమితి ఉద్యోగుల సంఘం రాష్ట్ర శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్,యూత్ రాష్ట్ర కార్యదర్శి గంగుల శ్రీనివాస్ యాదవ్,మండల నాయకులు జక్కుల స్వామి యాదవ్,కాశవేని రమేష్ యాదవ్, గంగాధర్ యాదవ్,రెడ్డి యాదవ్,వేల్పుల రాజ గంగారాం యాదవ్,పీలి మల్లేషం యాదవ్,సతీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షులను నిర్బంధించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి తగదు

## - మండల బిజెపి అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్

**సూర్య. ఇల్లంతకుంట. 03.**

కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే తాటిపల్లి వెంకట రమణారెడ్డి పైకి కాంగ్రెస్ గుండాల దాడికి, సంబంధించి సంఘీభావం తెలపడానికి సిద్ధమైన రాష్ట్ర బిజెపి అధ్యక్షులు నరపరాజు రామచంద్ర రావు ను హౌస్ అరెస్ట్ చేయించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి తగదని ఇల్లంతకుంట మండల బిజెపి అధ్యక్షులు భూమల్ల అనిలకు మార్, నాయకులు తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి సంఘీభావం తెలుపడానికి వెళుతున్న ఎమ్మెల్సీ అంజిరెడ్డి , ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి,బిజెపి ప్రజా ప్రతినిధులను పోలీసులు అడ్డగించి నిజాంబాద్ బయట నుంచి వెనక్కి పంపించడం ఏమిటోనని ప్రశ్నించారు.




బిజెపి ఎమ్మెల్యేలు, ఎంపీలను వారి వారి ఇళ్లల్లో బయటకు వెళ్లకుండా హౌస్ అరెస్ట్ చేసినంత మాత్రాన కాంగ్రెస్ ఏమో సాధించినట్లు అనుకోవడమేనన్నారు. కాంగ్రెస్ చేసిన దాడి ప్రజలందరూ చూసి గమనిస్తున్నారని, రాబోయే కాలంలో , రానున్న ఏ ఎన్నికల్లోనైనా సమాధానం చెప్పే రోజులు దగ్గర పడుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దే హోం శాఖ తో పాటు ఇతర శాఖలను ఇవ్వడానికి కూడా రేవంత్ క్యాబినెట్లో ఒక వ్యక్తి కూడా దొరకడం లేదని ఎద్దేవా చేశారు. కాటిపల్లి వెంకటరమణారెడ్డిపై దాడి రాష్ట్ర ప్రభుత్వ పతనానికి, కదిలించుకున్న మొదటి రాయి అని,ఈ దాడితో రాష్ట్ర ప్రభుత్వంకు వారి గొయ్యి వారే తవ్వుకున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మేకల మల్లేశం,ముత్తక్క, లొంకోజు చంద్రం, పినికాశి అనిల్, తుమ్మనపల్లి కమలాకర్ రావు,పిల్లి గోపాల్, కూనబోయిన పరశురాం, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# బేగంపేట లో పోలీసుల పహారా

**సూర్య, సెంటినరీ కాలనీ**




రామగిరి మండలం బేగంపేట గ్రామంలో పోలీసు పహారా కొనసాగుతుంది. శనివారం బేగంపేట గ్రామానికి చెందిన మొలుగూరి కొమురయ్య ను ఇదే గ్రామానికి చెందిన బుర్ర రాజకొమురయ్య సెంటినరీ కాలనీ లోని కమ్యూనిటీ హాల్ లో హత్య చేసిన విషయం విదితమే. ఈ క్రమంలో గ్రామంలో కొమురయ్య అంత్యక్రియలు జరుగుతుండగా రాజకొమురయ్య ఇంటి పై బాధితులు దాడి చేసినట్లు తెలిసింది. గృహంలోని టీవీ తో సహా ఇతర వంట సామాను ధ్వంసం చేసినట్లు తెలిసింది. గ్రామంలో ఉద్రిక్తత నెలకొనడంతో పోలీసులు పహారా చేపట్టారు.

# గల్ఫ్ మృతుని కుటుంబానికి తోటి మిత్రుల సాయం

**సూర్య,రాయికల్**



మండలం లోని అల్లిపూర్ గ్రామానికి చెందిన కట్ట గంగన్న ఇటీవల అనా రోగ్యం తో సౌదీలో మృతి చెందాడు.కాగా ఇట్టి విషయం తెలుసుకున్న అల్లీపూర్ గ్రామానికి చెందిన సౌదీ సంఘం మిత్రులు తమవంతుగా మిత్రుని కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించి రూ. 1లక్ష 36వేల 830లను సేకరించిన నగదును మృతుని భార్య సప్న,పిల్లలకు అందజే సారు.ఈ కార్యక్రమంలో అల్లిపూర్ సౌదీ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# దుబ్బరాజన్న ఆలయ క్యాలెండర్ తప్పులు

## - అయోమయానికి గురవుతున్న భక్తులు

**సూర్య సారంగాపూర్**




జగిత్యాల జిల్లాలోనే ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీదుబ్బ రాజేశ్వర స్వామి ఆలయ క్యాలెండర్ 2026 లో చిన్న తప్పు దొర్లినట్లు భక్తులు గుర్తించారు.ఆలయ అధికారులు మహాశివరాత్రి తర్వాత నిర్వహించే మహా రుద్రాభిషేకం సోమవారం రోజున నిర్ణయించటం ఆనవాయి తీగా వస్తుంది.కాగా ఆలయ అధికారులు విడుదల చేసిన క్యాలెండర్ లో 23 సోమవారం అని ముద్రిం చాల్సి ఉండగా ఫిబ్రవరి 23 శుక్రవారం ముద్రించడటంతో భక్తులు అయో మయానికి గురవుతున్నారు.అధికారుల తప్పిదం తో భక్తులు మహారుద్రభి శేకం ఏ రోజున నిర్వహిస్తారని గందరగోళంలో ఉన్నట్లు తెలుస్తోంది.తప్పు చిన్నదే అయిన అధికారులు గుర్తించకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమని భక్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి

**సూర్య,రాయికల్**



ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన రాయికల్ పట్టణానికి చెందిన ముచ్చర్ల సుదర్శన్ రెడ్డి,కొడిమ్యాల రమ కుటుంబా లను మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. మృతి పట్ల వివరాలు అడిగి తెలుసుకొని, మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు.వీరి వెంట కౌన్సిలర్ రాకేష్ నాయక్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,నాయకులు తంగేళ్ల రమేష్,కడకుంట్ల నరేష్,మున్ను,పొన్నం శ్రీకాంత్,ఎద్దండి లింగారెడ్డి,బాపురపు రాజీవ్,కాశవేని రాజేష్,శివ తదితరులు పాల్గొన్నారు.

# గౌడ యూత్ అధ్యక్షుడిగా రాజశేఖర్

**సూర్య పెగడపల్లి**

మండల కేంద్రంలో ఆదివారం గౌడ కులస్తుల ఆధ్వర్యంలో మండల యువజన సంఘ అధ్యక్షునిగా రాజారాం పల్లి గ్రామానికి చెందిన నాగుల రాజశేఖర్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా ఉయ్యాల రాజశేఖర్ గౌడ్ ఉపాధ్యక్షులుగా బత్తిని చంద్రశేఖర్ గౌడ్, జితేందర్ గౌడ్,బాలుసాని ప్రశాంత్ గౌడ్,రంగు ప్రభాకర్ గౌడ్, క్యాషియర్ గా గర్వంద సతీష్ గౌడ్, సంయుక్త కార్యదర్శి జాగిరి వెంకటరమణ గౌడ్,కార్యనిర్వాహ సభ్యులు తీగల వేణు గౌడ్,రంగు సాగర్ గౌడ్,గర్వందుల శేఖర్ గౌడ్, నేరెళ్ల మహేందర్ గౌడు, గర్వందుల రమేష్ గౌడ్,ముంజ మహిపాల్ గౌడ్, పూదరిమునీందర్ గౌడ్,నాగుల సాగర్ గౌడ్, కాసరవు గంగయ్య గౌడ్,ఉయ్యాల గణేష్ గౌడ్,భీమన్న గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నుకోగా మార్కెట్ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ కమిటీ సభ్యులను అభినందించారు.

# క్రీడాకారులకు జెర్సీ లు అందజేత

**సూర్య మల్లాపూర్**

మండలంలోని రేగుంట గ్రామ ంలో క్రీడాకా రులను ప్రోత్స హిస్తూ గ్రామానికి చెందిన యువ కుడు పంచిరి నవీన్ ఆల్ యూత్ అసోసియేషన్ స్పోర్ట్స్ క్లబ్ క్రీడాకారులకు ఆదివారం జెర్సీ లను అంద జేశారు. ఈ సందర్భంగా నవీన్ ను స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తీట్ల లహరి రాజేష్, ఉప సర్పంచ్ గణవేని నందిని మల్లేష్, వార్డ్ సభ్యులు బాస రాజారెడ్డి, మహ్మద్ భషీర్, కలుసాని రాజన్న, కత్తి నరేష్, నాయకులు రంగు రామ గౌడ్, సురకంటి తిరుపతి రెడ్డి, కాటిపల్లి నారాయణ రెడ్డి, స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య వెల్గటూర్**

మండలంలోని కిష్టన్నా వుపేట శ్రీ నాగపెల్లి లక్ష్మీ నరసింహస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్లను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తమ క్యాంపు కార్యాలయంలో ఆదివారం అవిష్కరించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ నైనాల అజయ్ తెలిపారు. ఈ ఆలయ బ్రహ్మోత్సవాలు ఈ నెల 27నుండి మార్చి నెల4వ తేదీ వరకు నిర్వహిస్తయినట్లు ఆలయ చైర్మన్ తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కుమ్మరి సునీత-వెంకటేష్, కోటిలింగాల ఆలయ కమిటీ చైర్మన్ పూదరి రమేష్,తరాల శివకుమార్, మాచర్ల రాజేందర్, దాసారపు రామచందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ నామస్మరణ....

**సూర్య, గొల్లపల్లి**

అంబేద్కర్ అడుగు జాడ ల్లో యువత నడువాలని గొల్లపల్లి ఎస్సైకృష్ణ సాగర్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలో ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నామ స్మరణనీ ఆదివారం సామజిక సేవ కార్యకర్త గంగాధర మధుసూదన్ ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా గొల్లపెల్లి మండల ఎస్సై యం. కృష్ణ సాగర్ రెడ్డి హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు,యూత్ నాయకులు పాల్గొన్నారు.

# చైర్మన్,వైస్ చైర్మన్ లకు సన్మానం

**సూర్య మెట్‌పల్లి**

మున్సిపల్ నూతన చైర్మన్, వైస్ చైర్మన్ లు మైలారపు లింబాద్రి, ఓంకారీ నవీన్ లను అన్నారపు వంశీ,నీలిమ దంపతులు. శాలువా తో సన్మానించి, చిరు జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత మూడు పర్యాయాలు ఐదుగురు మహిళలు మున్సిపల్ చైర్ పర్సన్ లుగా ఎంపికయ్యారని గుర్తుచేశారు. మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ స్థానం జనరల్ రావడంతో, మొట్టమొదటిసారి పురుషుల స్థానంలో మైలారపు లింబాద్రి మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ కేవలం ఆరు కౌన్సిలర్ స్థానాలను కైవసం చేసుకున్నప్పటికీ, లింబాద్రి మున్సిపల్ పీఠాన్ని దక్కించుకోవడం సంతోష దాయకం అంటూ కొనియాడారు. ఐదేళ్ల పదవి కాలాన్ని, చైర్మన్ వైస్ చైర్మన్ లు ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు.

# ఆలయ అభివృద్ధి పనులకు పోనుగోటి సహకారం

**సూర్య వెల్గటూర్**

మండలంలోని కిష్టన్నావుపేట శ్రీనాగపెల్లి లక్ష్మీ నరసింహస్వామి ఆలయ అభివృద్ధికి వెల్గటూర్ మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోనుగోటి శ్రీనివా సరావు తమ వంతు సహకారం అందించారని ఆలయ కమిటీ చైర్మన్ నైనాల అజయ్ తెలిపారు. ప్రతి పౌర్ణమికి ఆలయంలో గిరిప్రదక్షణ శాస్త్రోక్తంగా జరుగుతుందని,భక్తులు కొండ చుట్టూ తిరిగి ప్రదక్షిణలు చేయడానికి సరైన రోడ్డు లేకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నారాని రోడ్డు విస్తరణ కు సహకరించాలని ఆలయ కమిటీ చైర్మన్ నైనాల అజయ్, స్థానిక సర్పంచ్ కుమ్మరి సునీత-వెంకటేష్ పోనుగోటి శ్రీనివాసరావు ను కోరారు.